# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 20 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 262 / పేజీలు : 8 / వెల : రూ.5/-



3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



అమరావతికి మళ్లీ ప్రాణ ప్రతిష్ట.. మూడేళ్లలో పూర్తిచేస్తాం



## జనసేనలో చేరికలు మాపై విశ్వాసాన్ని
# మరింత పెంచాయి

పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి
గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయితీరాజ్‌శాఖ పనిచేస్తోంది
అవినీతికి ఆస్కారంలేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..
రూపాయి లంచం లేకుండా, ఎవరి సిఫారసులు లేకుండా బదిలీలు జరిగాయి
కూటమి ఎమ్మెల్యేలు సిఫారసు చేసినా క్షుణ్ణంగా పరిశీలించి బదిలీలు చేశాం
లంచం అనే పదం వినిపిస్తే కార్యాలయం నుంచి వెళ్లిపోవాల్సిందే...

గుడివాడ ప్రాంతంలో తాగునీటి సమస్య
ఉందని మా దృష్టికి రాగానే చర్యలు చేపట్టాం
ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి.. నీటి పరీక్షలు
నిర్వహించాం..నిధులు మంజూరు చేశాం..
ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు
తీర్చటం కోసం సిద్ధంగా ఉన్నాం..
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2లో

## ఆ విషయంలో మన విద్యావ్యవస్థ
# విఫలమైంది

**: రాహుల్ గాంధీ**

గిరిజనుల మూలాల గురించి బోధించడంలో మన విద్యావిధానం విఫలమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2లో

## నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి ..
# భయపడుతున్నారు..!!

**హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు**

## కేసీఆర్ కుటుంబానిది దోపిడీ చరిత్ర

- తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు
- మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు
- గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది
- దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల క్రితం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారు
- ఏటా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం..
- సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డిని సద్భావన
- అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం
- రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూశాం..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

2లో

**హైదరాబాద్:** నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు. అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా? గతంలో కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి వచ్చింది. కేసీఆర్ కుటుంబానికి దోపిడీ చరిత్ర ఉంది. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు
# పటిష్ఠ బందోబస్తు

**పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం**

- ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం
- కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయి
- నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం
- హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు
- తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడి

**హైదరాబాద్:** గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమ



నం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు ..2వ పేజీలో

## కడప జిల్లాలో...
# దారుణం..!!

## ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి

### ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటన కలకలం రేపింది


- విద్యార్థినిని రోడ్డు పక్కనే చెట్లలోకి తీసుకెళ్లి విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు
- తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని స్థానికులు కడప రిమ్స్‌కు తరలించారు
- ఘటనపై బద్వేలు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు
- ప్రేమ పేరుతో 8వ తరగతి నుంచే విఘ్నేశ్ .. తమకు కుమార్తెను వేధిస్తున్నాడు : తల్లిదండ్రులు
- అతనికి వివాహమైనా వేధింపులు ఆపలేదని, ఇవాళ పెట్రోల్ పోసి నిప్పంటించాడని పోలీసులకు ఫిర్యాదు
- కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని నుంచి జిల్లా జడ్జి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు
- నిందితుడి కోసం నాలుగు బృందాలతో గాలింపు: ఎస్పీ
- గాయపడిన ఇంటర్ విద్యార్థినికి కడప రిమ్స్‌లో చికిత్స కొనసాగుతోంది. 80శాతం గాయాలయ్యాయి
- తనను కలవాలని విద్యార్థినికి విఘ్నేశ్ ఫోన్ చేశాడు..కలవకపోతే చనిపోతానని ఆమెను బెదిరించాడు
- నిందితుడిని వెంటనే అరెస్టు చేయండి..అధికారులకు ఆదేశం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలి : ఏపీ సీఎం

2లో


విఘ్నేష్, నిందితుడు



**బద్వేల్:** కడప జిల్లా బద్వేలు సమీపంలోని సెంచరీ ప్లైవుడ్ వద్ద ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటన కలకలం రేపింది. విద్యార్థినిని రోడ్డు పక్కనే చెట్లలోకి తీసుకెళ్లి విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని స్థానికులు కడప రిమ్స్‌కు తరలించారు. ఘటనపై బద్వేలు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమ పేరుతో 8వ తరగతి నుంచే విఘ్నేశ్.. తమకు కుమార్తెను వేధిస్తున్నాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. అతనికి వివాహమైనా వేధింపులు ఆపలేదని, ఇవాళ పెట్రోల్ పోసి నిప్పంటించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని నుంచి జిల్లా జడ్జి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.



నిందితుడిని అరెస్టు చేయండి: చంద్రబాబు ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటనపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడారు. ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు.

**నిందితుడి కోసం నాలుగు బృందాలతో గాలింపు: ఎస్పీ**

"గాయపడిన ఇంటర్ విద్యార్థినికి కడప రిమ్స్‌లో చికిత్స కొనసాగుతోంది. 80శాతం గాయాలయ్యాయి. చిన్నప్పటి నుంచి ఇద్దరికీ పరిచయం ఉంది. ఇద్దరూ బద్వేలు రామాంజనేయనగర్‌కు చెందినవారే. తనను కలవాలని విద్యార్థినికి విఘ్నేశ్ ఫోన్ చేశాడు. కలవకపోతే చనిపోతానని ఆమెను బెదిరించాడు. ఇద్దరూ పీపీకుంట చెక్‌పోస్టు సమీపంలోని ముళ్ల పొదల్లోకి వెళ్లారు. విద్యార్థినిపై పెట్రోల్

సూర్య



## జనసేనలో చేరికలు మాపై విశ్వాసాన్ని

# మరింత పెంచాయి

**పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి**

**గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్‌శాఖ పనిచేస్తోంది**

**అవినీతికి ఆస్కారంలేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..**

**రూపాయి లంచం లేకుండా, ఎవరి సిఫారసులు లేకుండా బదిలీలు జరిగాయి**

**కూటమి ఎమ్మెల్యేలు సిఫారసు చేసినా క్షుణ్ణంగా పరిశీలించి బదిలీలు చేశాం**

**లంచం అనే పదం వినిపిస్తే కార్యాలయం నుంచి వెళ్లిపోవాల్సిందే...**

**గుడివాడ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని మా దృష్టికి రాగానే చర్యలు చేపట్టాం**

**ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి.. నీటి పరీక్షలు నిర్వహించాం..నిధులు మంజూరు చేశాం..**

**ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చటం కోసం సిద్ధంగా ఉన్నాం..**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



**అమరావతి :** జనసేనలో చేరికలు తమపై విశ్వాసాన్ని మరింత పెంచాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముద్రగడ క్రాంతి, గుంటూరుకు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు, నలుగురు జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామినేని ఉదయభానుపై నమ్మకం ఉంచి ఎన్టీఆర్ జిల్లా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. "పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్‌శాఖ పనిచేస్తోంది. అవినీతికి ఆస్కారంలేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూపాయి లంచం లేకుండా, ఎవరి సిఫారసులు లేకుండా బదిలీలు జరిగాయి. కూటమి ఎమ్మెల్యేలు సిఫారసు చేసినా క్షుణ్ణంగా పరిశీలించి బదిలీలు చేశాం. లంచం అనే పదం వినిపిస్తే కార్యాలయం నుంచి వెళ్లిపోవాల్సిందే. గుడివాడ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని మా దృష్టికి రాగానే చర్యలు చేపట్టాం. ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి.. నీటి పరీక్షలు నిర్వహించాం. నిధులు మంజూరు చేశాం. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చటం కోసం సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## కడప జిల్లాలో దారుణం..!!

**(మొదటిపేజి తరువాయి)** పోసి నిప్పంటించి విఘ్నేశ్ పరారయ్యాడు. నిందితుడి ఆచూకీ కోసం నాలుగు బృందాలతో గాలింపు చేపట్టాం" అని కడప ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు.

### నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి

## భయపడుతున్నారు..!!

**(మొదటిపేజి తరువాయి)**సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు. గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల క్రితం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారు. ఏటా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం. రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూశాం. కానీ 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి గీతారెడ్డి. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగింది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రధాని పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్‌ది.

## భూ కేటాయింపులు రద్దు..

**విశాఖ శారదాపీఠానికి షాకిచ్చిన ఏపీ ప్రభుత్వం**

**అమరావతి:** విశాఖ శారదాపీఠానికి ఏపీ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలోని శారదాపీఠానికి భీమిలి మండలం కొత్తవలసలో 15 ఎకరాలు గత వైకాపా ప్రభుత్వం కట్టబెట్టింది. ఎకరా రూ.లక్ష చొప్పున రూ.15 లక్షలకు అప్పగించేశారు. బహిరంగ మార్కెట్‌లో అక్కడ ఎకరా రూ.15 కోట్లుంది. అంతటి విలువైన స్థలాన్ని తక్కువకు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం కలిగించేలా నాటి ప్రభుత్వం వ్యవహరించింది. కూటమి ప్రభుత్వ వచ్చాక ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా అనుమతులను రద్దు చేసింది. తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని తితిదేను ఆదేశించింది

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు

**(మొదటిపేజి తరువాయి)**

డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు

## రైల్వే ప్యాసింజర్లకు గుడ్ న్యూస్..

**తెలంగాణలోని ఆ రైల్వే స్టేషన్లకు కొత్త రూపురేఖలు..**

భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" కింద రైల్వే ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 38 రైల్వే స్టేషన్‌లను ఏకంగా రూ.1830.4 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతోంది. ఇందులో భాగంగా శాటిలైట్ టెర్మినల్ గా అభివృద్ధి చెందుతున్న చెర్లపల్లి రైల్వే స్టేషన్‌తో సహా సికింద్రాబాద్, ఇతర రైల్వే స్టేషన్‌లు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ గత ఏడాది ఆగస్టు, ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి సంబంధించిన పనులు జోరందుకున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనుల్లో ప్రధానమైన అభివృద్ధి పనులతో పాటు, ప్రస్తుతం భాగ్యనగరంలోని ఇతర రైలు టెర్మినల్స్ లో కూడా రద్దీని తగ్గించడానికి చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధిని చేపట్టబడింది.

### అమరావతికి మళ్లీ ప్రాణ ప్రతిష్ఠ..

## మూడేళ్లలో పూర్తిచేస్తాం

**: సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**రాజధాని అమరావతి పూర్వ వైభవం దిశగా అడుగులు పడుతున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణం 2.0 ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతికి మళ్లీ ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని.. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని.. పేర్కొన్నారు.**



అమరావతి రాజధాని నిర్మాణం 2.0 ప్రారంభమైంది. రాయపూడిలో పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. 80 శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న అమరావతి నిర్మాణ ఏజెన్సీ సీఆర్డీయే కార్యాలయ పనులను చంద్రబాబు మొదలుపెట్టారు. 2018లో 160 కోట్ల రూపాయలతో %జ=ణూ% ఆఫీస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం.. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు నిలిచిపోయాయి. ఆగిపోయిన %జ=ణూ% కార్యాలయ పనులు తిరిగి ప్రారంభించారు సీఎం చంద్రబాబు. ఏడంతస్థుల భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. ఇటీవల జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై నిర్ణయం తీసుకున్న సర్కార్.. వెంటనే అమలు చేసింది. రాబోయే రోజుల్లో విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని.. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నో ఇబ్బందులు పడ్డామని.. రాజధాని అమరావతి కోసం రైతుల్ని ఒప్పించి వేల ఎకరాల భూమిని సేకరించడం ఒక చరిత్ర అన్నారు. మళ్లీ అమరావతికి పూర్వ వైభవం కచ్చితంగా వస్తుందన్నారు. గత ఐదేళ్లలో కూడా అమరావతికి అడ్డంకులు సృష్టించారని.. రాజధాని ప్రాంత మహిళా రైతుల చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అమరావతికి టాప్ యూనివర్శిటీలు, 10 టాప్ బెస్ట్ స్కూల్స్, 10 టాప్ బెస్ట్ కంపెనీలు రావాలన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. చరిత్ర తిరగరాయడంలో భాగంగా ఈ సభ జరుగుతోందన్నారు. హైదరాబాద్ నుంచి పాలన సాగిస్తే అమరావతి డెవలప్‌కాదని భావించామని.. సైబరాబాద్ నిర్మించిన ఘనత టీడీపీదేనన్నారు. హైదరాబాద్‌లో రింగ్‌రోడ్డు, ఎయిర్‌పోర్టు మొదలుపెడితే విమర్శించారని.. కానీ ఎంతో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మొత్తం 54వేల ఎకరాల భూమి అమరావతికి సేకరించామని.. గత ప్రభుత్వం అమరావతి రైతులను తీవ్ర ఇబ్బందులు పెట్టిందని చంద్రబాబు పేర్కొన్నారు. వీరోచితంగా పోరాడి మహిళా రైతులు రాణిరుద్రమలుగా కనిపించారన్నారు. ఉద్యమాలతో ప్రజలను చైతన్యపరిచారని.. ప్రభుత్వం అణగదొక్కే ప్రయత్నం చేసిందని.. అయినప్పటికీ.. వెనకడుగు వేయకుండా పోరాడన్నారు. అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేస్తున్నామని.. అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మాణంలో స్పీడు పెంచుతామని తెలిపారు. గ్రీన్‌సిటీగా అమరావతిని నిర్మాణం చేస్తామని.. మూడేళ్లలో అమరావతి పనులు పూర్తి చేయాలని సూచించారు. తన కష్టాలు చూసి వరుణదేవుడు కూడా స్పందించి అండగా ఉన్నాడంటూ సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలో టాప్10 విశ్వవిద్యాయాలు అమరావతికి వస్తున్నాయని.. బిట్స్ పిలాని కూడా యూనివర్సిటీ పెట్టడానికి అంగీకరించిందన్నారు. టాప్ హోటల్స్, టాప్ హాస్పిటల్స్ కూడా అమరావతికి వస్తున్నాయన్నారు. రూ.40వేల కోట్లతో 50 పనులకు టెండర్లు పిలిచామని.. వైసీపీ ప్రభుత్వం కారణంగా రూ.7వేల కోట్ల అదనపు భారం ఏర్పడిందన్నారు.

### ముంచుకొస్తున్న...

## మరో ముప్పు..!

**ఇక నాన్ స్టాప్ వర్షాలే వర్షాలు..**

**తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతవారణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది.. ఆంధ్రప్రదేశ్ లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనావేసింది.. వాతావరణ శాఖ సూచనలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోండి..**

నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాత ఉత్తర తమిళనాడు తీరప్రాంతములో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టంనకు 5.8 కి.మీ ఎత్తువరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉంటుంది. వేరొక ఉపరితల ఆవర్తనం మధ్య అండమాన్ సముద్ర ప్రాంతములో సగటు సముద్ర మట్టం నకు 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నది. దీని ప్రభావంతో అక్టోబరు 21 తేదీన తూర్పు మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర అం



డమాన్ సముద్ర ప్రాంత ములో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఈ అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ అక్టోబర్ 23వ తేదీన వాయుగుండముగా బలపడే అవకాశముంది. నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాత ఉత్తర తమిళనాడు తీరప్రాంతములో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టంనకు 5.8 కి.మీ ఎత్తువరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉంటుంది. వేరొక ఉపరితల ఆవర్తనం మధ్య అండమాన్ సముద్ర ప్రాంతములో సగటు సముద్ర మట్టంనకు 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నది. దీని ప్రభావంతో అక్టోబరు 21 తేదీన తూర్పు మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతములో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఈ అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ అక్టోబర్ 23వ తేదీన వాయుగుండముగా బలపడే అవకాశముంది. దీంతో పాటు తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా అల్పపీడన ప్రాంతం నుండి ఉపరితల ద్రోణి దక్షిణ కర్ణాటక, రాయలసీమ అంతర్భాగముగా దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ విస్తరించి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. వీటి ప్రభావంతో ఉరుములు మెరుపులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. దీంతో పాటు తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా అల్పపీడన ప్రాంతం నుండి ఉపరితల ద్రోణి దక్షిణ కర్ణాటక, రాయలసీమ అంతర్భాగముగా దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ విస్తరించి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. వీటి ప్రభావంతో ఉరుములు మెరుపులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ఒ% యానాం:- శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ఒ% యానాం:- శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- శనివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- శనివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమ:-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమ:-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది.

### తవ్వకాలలో బయటపడ్డ హనుమాన్ విగ్రహం.. తన్మయత్వంతో భక్తుల పూజలు..!

హనుమకొండలో ఓ శివాలయం అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిపిన తవ్వకాల్లో బాల హనుమాన్ విగ్రహం బయటపడింది. దీంతో స్థానికులు తరలివచ్చి హనుమంతుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. హనుమకొండ హంటర్ రోడ్‌లో తవ్వకాల్లో పురాతన కాలంనాటి బాల హనుమాన్ విగ్రహం బయట పడింది. శివాలయం అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న చోట హనుమాన్ విగ్రహం బయటపడటంతో స్థానికులు భక్తిపారవశ్యంతో ఉప్పొంగి పోతున్నారు. ఆ విగ్రహాన్ని అక్కడే ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే బాల హనుమాన్‌కు గుడి కట్టిస్తామంటున్నారు. మరిన్ని వివరాల్లోకి వెళ్తే.. హంటర్ రోడ్‌లోని అభయాంజనేయ స్వామి కాలనీలోని శివాలయంలో గత కొన్ని రోజులుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పక్కనే ఉన్న గుట్టలను తొలగిస్తుండగా రెండు రాళ్ల మధ్యలో బాల ఆంజనేయ స్వామి విగ్రహం ప్రత్యక్షం అయ్యింది. ఆ నోట ఈ నోట ఈ విగ్రహం మాట కాలనీ అంతా విస్తరించడంతో కాలనీ వాసులు తాండోపతాండలుగా అక్కడికి చేరుకొని పూజాలు చేస్తున్నారు. బాల ఆంజనేయస్వామి ప్రత్యక్షం వెలవడం శుభసూచకం అంటున్న స్థానికులు, అక్కడే గుడికట్టి నిత్యపూజలు జరుపుతామని అంటున్నారు.

## ఆ విషయంలో మన విద్యావ్యవస్థ విఫలమైంది: రాహుల్ గాంధీ

**గిరిజనుల మూలాల గురించి బోధించడంలో మన విద్యావిధానం విఫలమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.**

**రాంచీ:** త్వరలో ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే రాంచీలో ఏర్పాటు చేసిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' సభలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీఏ సర్కారుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివాసీల గురించి బోధించడంలో మన విద్యావ్యవస్థ విఫలమైందని వ్యాఖ్యానించారు.

**వారి హక్కులను హరిస్తున్నారు..** "గిరిజనుల చరిత్ర, వారసత్వం, సంస్కృతి, వైద్య విధానాలను భాజపా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దళితులు, గిరిజనులు, వెనకబడిన వర్గాల వారిని గౌరవిస్తున్నట్లు ప్రధాని మోదీ చెబుతున్నారు. కానీ, ఆయన మీ హక్కులను హరిస్తున్నారు. సంస్థల నుంచి బహిష్కరిస్తున్నారు. ఆర్థిక శాఖలో ఒక్క దళితుడు, గిరిజనుడు లేడు. ఆదివాసీల మూలాల గురించి బోధించడంలో మన విద్యావిధానం విఫలమైంది. మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అన్ని రకాలుగా నాశనం చేసేందుకు



ప్రయత్నిస్తోంది. దాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

**"మహారాష్ట్ర ఎన్నికలు దేశ రాజకీయాలను మార్చగలవు: అఖిలేష్ యాదవ్"**

**నిజాయతీని నియంత్రించలేరు..**

కులగణన సమాజానికి ఎక్స్-రే వంటిదని రాహుల్ గాంధీ అన్నారు. దాన్ని ప్రధాని మోదీ వ్యతిరేకించారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలను భాజపా నియంత్రిస్తోందన్నారు. కాషాయ పార్టీ రాష్ట్రానికి నిధులు, సంస్థలను నియంత్రించగలదేమో కానీ, నిజాయతీ కాదని వ్యాఖ్యానించారు. కాగా.. ఝార?ండ్ ఎన్నికల నేపథ్యంలో రాహుల్ పలు హామీలు ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే వస్తే రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేస్తామన్నారు. ఇప్పటికే అధికార కూటమి పార్టీలైన జేఎంఎం, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. సీట్ల పంపిణీపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# అత్యాచారం చేసి హత్య నిందితుడిని శిక్షించాలి

**యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి**

**కర్నూలు అక్టోబర్ 19సూర్య న్యూస్** అశ్విని అనే విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు సన్నీ ని తక్షణమే అరెస్టు చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పరి మండలం నగరూరు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని అశ్వినిపై జరిగిన అత్యాచార హత్య ఘటన భాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని ఆమె తెలిపారు. అత్యాచార హత్య నిందితుడు సన్నీ ని తక్షణమే అరెస్టు చేసి, ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుడ్ని చట్టప్రకారం శిక్షించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.




# మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం

**ప్రతి విద్యార్థికి అందాలి:డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే**

**కర్నూలు అక్టోబర్ 19సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉచితంగా అందిస్తున్న మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం ప్రతి విద్యార్థికి అందేలా పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, శ్రద్ధ వహిం చాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి విద్యార్థికి ఉచితంగా అందించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు రెండు లక్షల పుస్తకాలు మన జిల్లాకు అందించినట్లు తెలిపారు. ఈ 30 పేజీల పుస్తకంలో మానవ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఎదురయ్యే సవాళ్ళను ఎలా అధిగమించాలో తెలుపుతుందని, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోగలరు.



## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన
# రెవెన్యూ యంత్రాంగం





**మహానంది అక్టోబర్ 19 సూర్య న్యూస్** మహానందిలోని ఈశ్వర్ నగర్ ప్రాంతంలో వివాదాస్పద స్థలాన్ని మండల రెవెన్యూ యంత్రాంగం శనివారం పరిశీలించింది. ఈ ప్రాంతంలో గత కొన్ని రోజుల క్రితం ఒక మతానికి చెందిన వాటిని తొలగించడం వివాదాస్పదంగా మారడంతో దానిని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మరియు విఆర్ఓ చలమయ్య పరిశీలించారు. తొలగింపునకు సంబంధించి కొందరు గ్రామస్తులు మహానంది పోలీసులకు ఫిర్యాదు చేశారని సోషల్ మీడియా మరియు పత్రికల్లో రావడంతో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమై పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై పోలీసులు కూడా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించినట్లు సమాచారం. దీనిపై మండల తాసిల్దార్ రమాదేవి వివరణ ఇస్తూ రెవిన్యూ రికార్డులు పరిశీలించిన అనంతరం చట్టపరంగా చర్యలుతీసుకుంటామన్నారు.

## యాంటీ ర్యాగింగ్ పై కర్నూలు మెడికల్ కాలేజీ లో
# అవగాహన సదస్సు

**కర్నూలు ( లీగల్),అక్టోబర్ 19సూర్య న్యూస్** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, జిల్లా సూపరింటెండెంట్ ఒఫ్ పోలీసు బిందు మదవ్ , లీగల్






ఎయిడ్ డిఫెన్స్ కు సంబంధించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్. మనోహరు,ప్రభాకర్ రెడ్డి , సూపరింటెండెంట్, కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కే.చిట్టి నరసమ్మ, ప్రిన్సిపల్, మెడికల్ కాలేజీ కర్నూలు మెడికల్ కాలేజీ నందు అవగాహన నిర్వహించి ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ర్యాగింగ్ యొ క్క దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపర మైన నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతి లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయి. నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుంది అని తెలియజేశారు. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన నిర్వహించడం మరియు ర్యాగింగ్‌లో పాల్గొనడంపై శిక్షాస్పద నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధించబడును, దీని వల్ల విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడును. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ప్రక్రియలో అభ్యర్థులు...
# దళారులను నమ్మి మోసపోవద్దు

**ఆర్మీ నియామక అధికారి కల్నల్ పునీత్ కుమార్**




**కర్నూలు అక్టోబర్ 19 సూర్య న్యూస్** : నవంబర్ 10 నుండి 15 వరకు నిర్వహించనున్న అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని గుంటూరు ఆర్మీ నియామక కార్యాలయం డైరెక్టర్ కల్నల్ పునీత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10%ఎ% ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ 8TH ట్రేడ్స్‌మన్ నియామకాలకు సంబంధించిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నవంబర్ 10 నుండి 15 వరకు కడప DSA స్టేడియంలో జరుగుతుందని, ఇందులో ఇతర జిల్లాలతో పాటు కర్నూలు జిల్లాకు చెందిన అభ్యర్థులు కూడా ఇందులో పాల్గొంటారన్నారు. ఆర్మీరిక్రూట్మెంట్ ప్రక్రియ పూర్తిగా ఫెయిర్ గా,పారదర్శకంగా జరుగుతుందని ఆర్మీ నియామక అధికారి తెలిపారు. అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించడానికి సహాయం చేస్తామని వచ్చే మోసగాళ్ల నుండి దరఖాస్తుదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు..కష్టపడిన వారికి, మెరిట్ ప్రకారమే ఎంపిక జరుగుతుందని, మధ్య దళారులు, ఏజెంట్లను నమ్మవద్దని ఆయన సూచించారు.. ఆలాంటి ఏజెంట్లు/ ఏజెన్సీల ఆకర్షణలో పడవద్దని ఆర్మీ నియామక అధికారి సూచించారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని పొందిన అడ్మిట్ కార్డులను, www.joinindianarmy.nic.inలో అప్లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్ కి సంబంధించిన అన్ని పత్రాలు అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకొని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సామినేని ఉదయభాను సమక్షంలో
# జనసేన పార్టీలో వలసలు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 19 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నూజివీడు నియిజకవర్గానికి చెందిన జనసేన ముఖ్య నాయకులు ముత్యాల కామేష్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామానికి చెందిన నాయకులు రామిశెట్టి వెంకట సత్యనారాయణ (పెద్ద బాబు) అల్లం శెట్టి ప్రసాద్ నూజివీడు పట్టణానికి చెందిన ఎస్సి నాయకులు శానంపూడి ఏలియా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుమాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి గ్రామ మరియు పట్టణ స్థాయి లో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన నాయుకులు ముత్యాల కామేష్ ఆధ్వర్యంలో సామినేని ఉదయభాను ని మర్యాదపూర్వకంగా కలిసిన నూజివీడు దుర్గా మల్లేశ్వరి స్వామి వారి దేవస్థానం అర్చకులు వంగల శరత్ చంద్ర శర్మ వేద ఆశీర్వాదం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నూజివీడు పట్టణ 26వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు దద్దనాల శివ నూజివీడు మండల జనసేన ఉపాధ్యక్షులు ఇంటూరి చంటి హేమ సామెల్ అధినేత కాశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డి.బి.ఎస్ లో ముగిసిన రెండు రోజుల
# పి.సి.బి డిజైన్ వర్క్ షాప్

**కావలి అక్టోబర్ 19 సూర్య న్యూస్** వర్క్ షాప్ ల ద్వారా విద్యార్థుల సుజనాత్మకత పెరుగుతుందని తిరుపతి కి చెందిన పద్మావతి ఐ ఒ టీ సొల్యూషన్ ప్రతినిది పి.యోగానంద్ పేర్కొన్నారు. శనివారం నాడు డి.బి.ఎస్ లో జరిగిన పి.సి.బి డిజైన్ వర్క్ షాప్ లో విద్యార్థులకు పి.సీ.బి డిజైన్ గురించి ఒక్క రోజు ఆన్ లైన్ లోను మరియు ఒక్క రోజు ఆఫ్ లైన్ లోను శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్ మరియు టి.వి లాంటి ఎలక్ట్రిక్ వస్తువులలో ఉపయోగించే ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు తయారి గురించి విభాగం విద్యార్థులకు ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగి%శీ%దని తెలియజేసారు. డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుదీర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాబివృద్ధికి అవసరమైన అన్ని శిక్షణ తరగతి ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశం ప్రతి యొక్క విద్యార్థి వినియోగించుకొని నైపుణ్యాలను అబివృద్ధి పరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా .టి.వి రావు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞాన నైపుణ్యాలను పెంచే ఇటువంటి వర్క్ షాప్ లు విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొన్ని ఇకముందు కూడా నిర్వహిస్తామని తెలియజేసారు. ఫై కార్యక్రమములో పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, ఇ.సి.ఇ విభాగం అధిపతి కె వేణుగోపాల్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## రాష్ట్ర అధికార ప్రతినిధిగా
# మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డి

**నెల్లూరు/ కోవూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** వైసిపి సీనియర్ నేత మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కీలకపాదివి చేపట్టారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నల్లపరెడ్డి నియమిస్తూ జగన్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించండి జిల్లా వైసీపీలో సీనియర్ నేతగా కోవూరు నుంచి అత్యధిక సార్లు గెలుపొందిన ఎమ్మెల్యేగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రసన్నకు ఆ పార్టీ అధిష్టానం రాష్ట్ర స్థాయిలో మరింత ప్రాధాన్యతమే కల్పించింది జిల్లా స్థాయిలో వైసీపీని బలపాతం చేయడంలోనూ ప్రధాన పార్టీలపై విమర్శలు చేయడంలోనూ ప్రసన్నకుమార్ రెడ్డి ముందు వరుసలో ఉంటారు. ఇదే సందర్భంలో వైసిపి అధినేత జగన్ కవచంలా ఎప్పటికప్పుడే తెలుగుదేశం పై నొప్పులు చేరుకుతూ దూకుడుగా ఆయన దూసుకుపోతుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి ఆయన సేవల కు ఉపయోగించుకోవాలని వైసిపి అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆ దిశగా వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆయనను నియమించింది ప్రసన్నకు రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడంతో కోవురు నియోజకవర్గంలో వైసిపి నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని హర్షం చేశారు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# డ్రైడే ఫ్రైడే పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీ

**అనంతగిరిఅక్టోబర్ 19 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చిలకలగెడ్డ పంచాయతీలో శనివారం డ్రైడే ఫ్రైడే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం ఎంపీడీవో ఏవివి కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ శెట్టి నీలవేణి పాల్గొని పరిసరాల పరిశుభ్రత అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రహదారులపై పడేయకుండా, బహిరంగ మలమూత్ర విసర్జనలను అరికట్టాలని పిలుపునిచ్చారు. అధికారులు స్థానిక ప్రజా ప్రజలతో కలిసి శ్రమదానం చేపట్టారు.




# వైసీపీకి బీసీ నేత పంపన రాజీనామా

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 19సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి కాకినాడ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పంపన రామకృష్ణ రాజీనామా చేశారు. శనివారం ఓ సంఘ భవనంలో తన రాజీనామాను రామకృష్ణ ప్రకటించారు. ఈ రాజీనామాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పంపారు. గత 25 ఏళ్లుగా తను రాజకీయాల్లో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగ అధ్యక్షుడుగా బాధ్యతలను నిర్వహించారన్నారు. అనంతరం వైసీపీ ఏర్పడిన దగ్గర్నుంచి క్రియాశీలంగా పనిచేసానని కొన్ని అనివార్య కారణాలవల్ల పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు పంపన చెప్పారు. కాకినాడ రూరల్ వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రవర్తన వల్లే రాజీనామా చేస్తున్నానన్నారు. రాష్ట్రస్థాయిలో తనకు ఒక పదవి వస్తుంటే దాన్ని కన్నబాబు అడ్డుకున్నారన్నారు. గ్రామస్థాయిలో ఉన్న కార్యకర్తకు ఇచ్చిన గౌరవం తనకు కన్నబాబు ఇవ్వకపోవడం వల్ల మనస్థాపంకు గురై రాజీనామా చేస్తున్నట్లు పంపన రామకృష్ణ తెలిపారు.



# జగన్ పరిపాలనకు అర్హుడు కాదు

**అప్పులు తేవడం బటన్ నొక్కడమే జగన్ కు తెలుసు**

**కానీ సీఎం చంద్రబాబు సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తారు: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 19సూర్య న్యూస్** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ఏమాత్రం అర్హుడు కాదని కేవలం అప్పులు తీసుకువచ్చి బటన్ నొక్కడం మాత్రమే అతనికి తెలుసని ఎన్టీఆర్ జిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు విమర్శించారు. ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు ఏపీకి పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు టీడీపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఏపీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘమైన చర్చలు జరిపి అందరికి వివరణ ఇచ్చారని వెల్లడించారు ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాల నందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు గత ప్రభుత్వ పాలనలో అప్పటి సీఎం జగన్ కేవలం 15 నిమిషాల మాత్రమే ఎమ్మెల్యేల




సమావేశంలో ప్రసంగించి వెళ్లిపోయేవారన్నారు. కానీ సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా దాదాపు 7 గంటల సమయం పాటు అందరితో మాట్లాడారన్నారు. జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు రహదారి అభివృద్ధి పనులు కందులపాడు నుంచి నాగులూరు వరకు విస్తరణతో కూడిన రహదారి అభివృద్ధి పనులను కూడా అతి త్వరలో ప్రారంభి స్తామని స్పష్టం చేశారు. ఆగిన అభివృద్ధి పనులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. వరద విపత్తు సాయం బాధితు కుటుంబాలు అందరికీ విడుదల చేశామన్నారు. రైతులకు కూడా పంట నష్టపరిహారం చెల్లించినట్లు వెల్లడించారు. నెల రోజుల వ్యవధిలోనే వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకున్నట్లు పేర్కొన్నారు. జనరంజకంగా పరిపాలిస్తున్న సీఎం చంద్రబాబు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) ఎన్డీఏ మహా కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 20 అక్టోబర్, 2024

# పల్లె పండుగ తో ప్రగతి పరుగులు

**దేవనకొండ అక్టోబర్ 19 సూర్య న్యూస్:** అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే పల్లె పండుగతో ప్రగతి పరుగులు వేస్తుందని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి



పెద్దపీట వేస్తోందని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల తలమారి గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ప్రతి మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల పనులు ప్రారం భిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అబివృద్ధికి ఆమడదూరంలో ఉండిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మండల ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఉద్యోగులందరూ గ్రాడ్యుయేట్ ఓటరు గా

# నమోదవ్వండి : జేఏసి చైర్మన్ జోడాల








**తాళ్ళపూడి అక్టోబర్ 19 సూర్య న్యూస్ :** రానున్న తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ కౌన్సిల్ ఎన్నికలకు సంబంధించి 2021 లో డిగ్రీ ఉత్తీర్ణత పొందిన ప్రతీ ఉద్యోగి ఓటరు గా నమోదు అవ్వాలి అని ఏ.పి.జే.ఏ.సి. గోపాలపురం యూనిట్ చైర్మన్ జోడాల వెంకట్ ఒక ప్రకటన లో తెలియజేశారు ఆయన ప్రతీ కార్యాలయం తిరిగి వాళ్ళకి దరఖాస్తులను అందించారు ఆయన మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ ,పంచాయితీ రాజ్, యన్.ఆర్.ఈ జి.యస్, మెడికల్ మొదలకు శాఖలలో డిగ్రీ ఉత్తీర్ణులు ఐన అందరికీ అందించి ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి అని ఇంతకు ముందు ఉన్న అన్ని ఓటరు లిస్ట్ లు అమలు లో లేవు అని కొత్తగా అందరూ ఓటరుగా నమోదు. కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కానిస్టేబుల్స్, గ్రామీణ ఉపాధి పథకం రమాదేవి, పి.హెచ్.సి డాక్టర్, మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

### మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని

# ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

**కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి:బొక్కా ప్రసాద్**

**కొత్తపేట అక్టోబర్ 19 సూర్య న్యూస్** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, నవయుగ వైతాళికుడు స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి




సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీని ఘనంగా జరుపుకోవడం అంద రికీ తెలిసిందే, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి మరువు లేనిది. నేటి సమాజం మహాత్మ జ్యోతిరావు పూలేని కేవలం కొన్ని కులాలకు మాత్రమే అంకితం చేస్తున్నారు. స్వేచ్ఛా,సమానత్వం, ఐక్యమత్యం తో కూడిన సమ సమాజం కోసం కలలు కన్న మహనీయుడి గూర్చి , భావితరాలకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిని గూర్చి రేపటి తరానికి తెలియజేయవలిసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ మేధావి, భారత రాజ్యంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ ఆయనను గురువుగా స్వీకరించారంటే ఆయన యొక్క గొప్పతనం మనం తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాలుకు మాత్రమే పూలే పేరును ప్రకటించడం కాకుండా పూలే జయంతి ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వానికి ఆయన పై ఉన్న అభిమానాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటా

**: మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి**

**పామిడి అక్టోబర్ 19 సూర్య న్యూస్** గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి తన స్వగృహమునందు పామిడి మండలం కత్రిమల గ్రామానికి చెందిన



ప్రజానాయకుడు చెన్నకేశవరెడ్డి, వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మామిడి మండలంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్య పడకండి అండగా ఉంటాను రాబోయే రోజుల్లో భవిష్యత్తు మనదే ఎన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ప్రశాంతంగా ఉండి ముందుకు సాగండి ఏది ఏమైనా ఎవరు ఎన్ని కేసులు పెట్టి ఎంత ఇబ్బందులు పెట్టినా ఎవరూ భయపడకండి మీ కుటుంబాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండు ఉంటుంది ఏది ఏమైనా మీరెవరు అదేరే పడకండి మీ అందరి కోసం ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి ఉంటాడని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,నరసింహ,ధనుంజయ రేడ్డి ,ప్రసాదు, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు వృత్తి నైపుణ్యాలు ఎంతో అవసరం

### ప్రధానోపాధ్యాయురాలు బిల్ కిష్ బేగం

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 19 సూర్య న్యూస్** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్య విభాగంలో నైపుణ్యాలు ఎంతో అవసరం అని వెంకటాపురం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బిల్ కిష్ బేగం తెలిపారు. శనివారం మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆర్ట్ టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో రంగోత్సవ్ – 2024 కాంపిటేషన్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బిల్ కిస్ బేగం మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు వృత్తి విద్యా నైపుణ్యాలలో అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు ఒత్తి విద్య నైపుణ్యాలు కలిగి ఉంటే జీవితంలో ఎక్కడైనా రాణించవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్య నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు నేచర్ డ్రాయింగ్,





కలరింగ్, క్రీ కేచర్, హ్యాండ్ రైటింగ్ భాగాలకు 46 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు వేసిన ఆర్ట్ బొమ్మలు పలువురిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కాంపిటీషన్ లో ఆర్ట్ టీచర్ శ్రీదేవి విద్యార్థులకు మంచి మెలకువలు నేర్పించి ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. అనంతరం కనపరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ సిల్వర్ కాంస్య పథకాల తో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### వరి పంటను పరిశీలిస్తున్న

# వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి





**మహానంది అక్టోబర్ 19 సూర్య న్యూస్** తుఫాను, పెను గాలుల వల్ల నేల బారిన పడిన వరి పంటను మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి శనివారం పరిశీలించారు. మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లి, నందిపల్లి తదితర గ్రామాల్లోని పంట పొలాలను పరిశీలించి రైతులకు కొన్ని సూచనలు చేశారు. మరికొన్ని రోజులు పాటు తుఫాను పెను గాలులు వీచే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. ఏ గ్రామంలో ఎంత పంట నష్టం జరిగింది అనేది పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతామన్నారు. ఆయన వెంట గ్రామ వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, వీఆర్వో మాధవరావు తలారి కట్టుబడి ఖాజా హుస్సేన్ రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**మనం నిత్య ప్రశాంతత జీవితానికి సోపానం**

**రాయలసీమకోఆర్డినేటర్అక్టోబర్19 సూర్య న్యూస్** పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని,మనం నిత్యం ప్రశాంతత జీవితానికి సోపానమని చిప్పగిరి పోలీసులు



యశ్వంత్, భాస్కర్ పేర్కొన్నారు. శనివారం చిప్పగిరిలో అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యానర్ ను చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పోలీసు అమరవీరులు చేసిన త్యాగ పుణ్యమే మన అందరి జీవితాల ప్రశాంతతకు సోపానాలని కొనియాడారు. దేశ ప్రశాంతత కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి అక్టోబర్ 21న సంస్కరణ దినోత్సవ సభను ఏర్పాటు చేసి స్మరించుకోవడం సంతోషదాయకమన్నారు. దేశ భద్రతతో పాటు గ్రామాల్లో ప్రశాంత జీవితం స్వేచ్ఛ కలిగి జీవించాలంటే పోలీసుల కృషి మరువలేనిది అన్నారు. నిత్యం కనురెప్ప వలె అందర్నీ కాపాడి రక్షణ కలిగించే పోలీసులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి పోలీసులు పాల్గొన్నారు.

# అన్న క్షేత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆత్రేయపురం అక్టోబర్19 సూర్య న్యూస్:** రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో హరే కృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన అన్న క్షేత్ర శాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్న క్యాంటీన్ లకు ఇక్కడ నుండే ఆహారం సరఫరా చేస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్న క్షేత్రాన్ని సత్యానందరావు పరిశీలించి యాజమాన్యాన్ని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామయ్య,కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి,యల్లమెల్లి జగన్మోహన్,కాస సాగర్,అల్లూరి కృష్ణారాజు, బండారు శ్రీను,కూచినపల్లి దొరబాబు, యర్రంశెట్టి బుజ్జి, మిరియాలు రాము, వీరిగట్ల త్రిమూర్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో ప్లాస్టిక్'పై సమరం

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం**

**ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ గ్లాసులు స్వాధీనం**

**పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా చర్యలు**

**120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్నవి బ్యాన్**

**వాడినా, విక్రయించినా 10000 వేల జరిమానా**

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 19 సూర్య న్యూస్** ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి హెచ్చరించారు. ఎమ్మిగనూరు పట్టణంలో శనివారం అమరావతి టిఫిన్ సెంటర్లో, పలు షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపల్ అధికారులు సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడు తూ.. ప్లాస్టిక్ వల్ల పర్యా వరణానికి తీవ్ర నష్టం



జరుగుతుందని, ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. పలు షాపుల్లో మున్సిపల్ అధికారులు సిబ్బంది దాడులు నిర్వహించి ఒక్కో షాపుకు రూ.10000 చొప్పున జరిమానా విధించారని తెలిపారు. నిత్యం ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపాలిటీ తరఫునదాడులు చేస్తామని తెలిపారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని కోరారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టి ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని సూచించారు. 120 మైక్రాన్ల లోపు పాలిథిన్ కవర్లను ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్ కవర్ల తయారీ కంపెనీలపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తాం. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎంతటి వారైనా సరే దుకాణాలను సీజ్ చేస్తాం. ఒకవేళ వ్యాపారులు మరో చోట నుంచికొనుగోలు చేసే అవకాశం ఉంది. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వ్యాపారులు, వాణిజ్య వ్యాపారులు, హొటళ్లు, కిరాణా షాపు యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేస్తాం. వ్యాపారులు వాడితే జరిమానా విధిస్తాం. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపార సంస్థలను సీజ్ చేస్తాం. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో విచారణ

**బోగోలు అక్టోబర్ 19 సూర్య న్యూస్** బోగోలు గ్రామ పంచాయతీలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో పి సుబ్రహ్మణ్యం విచారణ చేపట్టారు. ఇటీవల గ్రామ సభలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో తొలగించాలని సభ్యులు ప్రశ్నించినప్పుడు, దాని పై పంచాయతీ కార్యదర్శి తనకు తెలియదని తన కొత్తగా బాధ్యతలు చేపట్టానని చెప్పడంతో ఆ తదినంతరం పంచాయతీ కార్యదర్శి తమ విధులను వార్డు సభ్యులు అడ్డుకున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై వార్డు సభ్యులు అకారంగా తనపై అక్రమ కేసు నమోదు చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో జిల్లా కలెక్టర్ గ్రామ సభలో జరిగిన ఉదాంతం పై సమగ్ర విచారణ జరపాలని ఎంపీడీవో పి సుబ్రహ్మణ్యం ను దేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో పి సుబ్రహ్మణ్యం పంచాయతీ వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి జహీర్ ని విడివిడిగా విచారణ చేసి స్టేట్మెంట్ రికార్డు చేశారు. అనంతరం ఎంపీడీవో సుబ్రమణ్య విలేకరులతో మాట్లాడుతూ ఈ విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కి పంపనున్నట్లు తెలిపారు. పై విచారణలో ఈవోపీఆర్డి నవీన్ పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### ఉపాధి నిధులతో సిసి రోడ్లకు భూమి పూజ ...బెల్డొన సర్పంచ్ కరివేముల సావిత్రి

**రాయలసీమకోఆర్డినేటర్అక్టోబర్19 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా చిప్పగిరి మండల పరిధిలోని బిల్డోనా గ్రామంలో పది లక్షల రూపాయల నిధుల సిసి రోడ్లకు శనివారం భూమి పూజ నిర్వహిం చారు. బేల్డోన సర్పంచ్ కరివేముల సావిత్రి ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివా సులు, సచివా లయ పంచాయితీ కార్యదర్శి నరేంద్ర






ఆధ్వర్యంలో పల్లె పండగ ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశులు, మాజీ సర్పంచ్ బీమలింగప్ప, కరివేముల గోవిందు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పల్లె పండుగతో పల్లెలకు అధికారులు వచ్చి ఉపాధి నిధులతో సిసి రోడ్లు నిర్మాణాల్లో చేపట్టడం భావితరాల భవిష్యత్తుకు పునాది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందుకు కుటుంబ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజల లో స్థిర స్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి నాయక్, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కూటమితోనే పల్లెల్లో పండుగ
# ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం అక్టోబర్19 సూర్య న్యూస్:** కోటి 50 లక్షలు అభివృద్ధి పనులకు భూమి పూజ కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెల్లో





పండుగ కళ వచ్చి పల్లె ప్రగతి విప్లవం రానున్నదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని మెర్లపాలెం, లొల్ల పేరవరం, బొబ్బర్లంక, నార్కెడి మిల్లి, అంకపాలెం గ్రామాల్లో కోటి 50 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ సారధ్యంలో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి పల్లె ప్రగతి సాధించినందుకు విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం మెర్లపాలెం గ్రామం లో 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు,డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే లొల్ల గ్రామం లో 14.20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ పనులకు, పేరవరం గ్రామం లో 26 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ పనులకు, బొబ్బర్లంక గ్రామం ఎస్సీ ఏరియా నందు 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ పనులకు, నార్కేడిమిల్లి గ్రామంలో 22 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు,డ్రైన్పనులకు, అంకంపాలెం గ్రామం రజకపేట మరియు పాటిచెరువు వద్ద 26 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, మనలా ఎంపీడీవో వెంకట రామన్, ముళ్ళపూడి భాస్కరరావు, సర్పంచ్ లు మెర్ల రాము, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, మత్తబత్తుల రాజు, తోటకూర సుబ్బరాజు, మద్దూరి సుబ్బారావు, పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో విశేష ప్రతిభ చూపి జాతీయ స్థాయికి
# ఎంపికైన బాలికలు

### ప్రశంసించిన ప్రిన్సిపాల్ ఉమాదేవి

**గోపాలపురం అక్టోబర్ 19 సూర్య న్యూస్:** బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలు తమ ప్రతిభతో సత్తా చూపిన విద్యార్థులు పలుక్రీడల్లో విశేష ప్రతిభ సత్తా చూపిన




విద్యార్థులతమ పాఠశాల కు గర్వకారణం ప్రిన్సిపాల్ టి ఉమాదేవి, శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్.నెలలో జరిగిన యస్. జి.యఫ్ అండర్ 14,17, 19, మండల స్థాయి.నియోజక వర్గ స్థాయి. రాష్ట్ర స్థాయి పోటిలో ఎంపికైన విద్యార్థులుఉమ్మడి పశ్చిమ గోదావరి జట్టుకు ప్రాతినిద్యం వహించి జాతీయస్థాయిలో,ఎంపికవడం జరిగింది.అండర్ -19 అథ్లెటిక్స్ నందు,బి. భవాని, బి. లావణ్య (రేస్ వాక్ )కె.ప్రవళిక, 400. మీటర్లు పరుగు. కె. మంజున 800. మీటర్లు పరుగు. జె. రేష్మ 3కెమేవై. రమ్యశ్రీ లాంగ్ జంప్, వాలీబాల్: బి.భవాని బి. లావణ్యపి. సాక్షిత. పి. అక్షయ. త్రో బాల్, ,సిహెచ్. శ్రావణి, కె. వినీల. బేస్బాల్ ,బి. భవాని, యమ్. తులసి, సాఫ్ట్ బాల్ :- పి. శ్రీవల్లి కె. గీతిక.కో,కో, కె. రోజా దేవిక, యన్ భవానీ కబడ్డీ కె. రోజా దీపక, యమ్. ధోని, జి. సాయి దుర్గ, ఎ.సంజన, డి.సుజాత యోగః -నాగదన చెస్,టి. సాయి నాగ దుర్గ దేవి కె. శర్య. కె. లాయ్యా. కుస్తీ గ్రీష్మ శ్రీ,బాల్ బాడ్మింటన్, ఓ. మానస, బి.భవాని, ఈనెల అక్టోబర్ లో జరిగిన పోటీలలో కూడా విశేష ప్రతిభ కనపరిచేందుకు కఠోర సాధన చేస్తున్నారు.గురుకులాలకు జరిగే జోనల్ మీట్ కూడా సాధన చేస్తున్నారు.అని తెలిపారు.పాఠశాల ప్రాధానోపాధ్యాయులు టి. ఉమా దేవిఎంపికైన క్రీడా కారులను అభినందించారు.పాఠశాల సిబ్బంది.పి.డి శిరీష జి.ఇ.టి. గౌతమి,అభినందించి ప్రోత్సహించి అభినందనలు క్రీడాకారులకు తెలిపారు.

## నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులు

### పరిశీలించిన్నట్టు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు

**నెల్లూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** జిల్లాలో చాలా కాలంగా అపరిష్కృతం గా ఉన్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులు పరిశీలించిన్నట్టు జిల్లా కలెక్టర్ ఓ.



ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం పొదలకూరు మండలం అంకుపల్లి, చేజర్ల మండలం పెరుమాళ్ళ పాడు, ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి రైల్వే లైనుకు సంబంధించి అవార్డు అయిన భూయజమానులు, రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా అంకుపల్లి గ్రామ రైతులు తమ గోడును జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ, భూములను అవార్డు చేసే సమయంలో రెండు పంటలు పండే సారవంతమైన భూములకు అది తక్కువ ధర నిర్ణయించినందున తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న మామిడి చెట్లకు నిమ్మ తోటలకు కనీస ధర చెల్లించడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న వామిడపర్తి గ్రామ రైతులకు చెల్లించిన ధరను తమకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు. చేజర్ల మండలం పెరుమళ్ళపాడు గ్రామ రైతులు మాట్లాడుతూ చిన్న చిన్న కమతాలు ఉన్నటువంటి రైతులు అనేకమంది ఉన్నామని, వారందరికీ మేలు చేకూర్చే విధంగా నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామ రైతులు మాట్లాడుతూ, కేవలం ఒక కిలోమీటర్ పరిధిలో పిల్లర్లు వేసి రైల్వే లైను నిర్మిస్తే తమ గ్రామంతో పాటు పరిసర నాలుగు గ్రామాల ప్రజలకు వరదల సమయంలో మునిగి పోకుండా ఉంటాయన్నారు. అదేవిధంగా మాగాణి భూములను మెట్ట భూములుగా రికార్డుల్లో చూపినందున, నష్టపరిహారం అందుకునే సమయంలో తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణలో రైతులకు చెల్లింపులు చేయడానికి గల ఇబ్బందులను నేరుగా వారి నోటి నుండి తెలుసుకునేందుకు వచ్చామన్నారు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా భూముల టైటిల్ విషయమై తగాదాలు ఉన్నటువంటి కేసుల్లో అథారిటీ నిర్ణయించిన మేరకు చెల్లింపులు జరుగుతాయన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో భూముల ధరలు తక్కువగా చూపడంతో నష్టపరిహారం కూడా తక్కువగా అందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వెల్లడించిన అన్ని వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు, ఆత్మకూరు ఆర్ డి ఓ లు అనూష, పావని, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# పల్లె గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ

**పామిడి అక్టోబర్ 19 సూర్య న్యూస్ :** పల్లె గ్రామాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసినదే అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం పల్లె పండుగ కార్యక్రమంలో





భాగంగా 10 లక్షల సిసి రోడ్డు ఎంపీడీవో తేజోశ్నా ఈ ఓ ఆర్ డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు సీసీ రోడ్డుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా గ్రామాలు అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వాన్న నిధులు దాదాపు 45 00 వేల కోట్లు పంచాయితీ అభివృద్ధి కోసం పాటుపడిన ఘనత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు ఎందుకంటే అని గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి చెంది పరుగులు పెడుతుందనే ఉద్దేశంతోనే పల్లె పండుగ కార్యక్రమం ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ఇలాంటి ప్రభుత్వం ఉన్నంతవరకు మంచి జరగడమే గాక గుంతకల్లు నియోజకవర్గం లో గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే అయిన తర్వాత రాజ్యాధికారం కలుపుకొని పోయి బడుగు బలహీనవర్గాలు అందరినీ కలుపుకొని పోయే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ఒకే ఒక నాయకుడు గుమ్మనూరు జయరాంఎందుకంటే గతంలో చాలామంది పార్టీకి కష్టపడి మాకు లేదని వారికి గుమ్మనూ రు జయరాం ఎన్నికల గెలుపు కోసం ఎవరైతే పనిచేశారో వారిని ఎప్పుడూ ఎవరు ఎన్ని చెప్పినా నమ్మిన వారికోసం ఎప్పుడూ గుర్తించుకునే నాయకుడే గుమ్మలూరు జయరాం గతంలో చాలామంది ఎన్నికలు అయిన తర్వాత కొత్త కొత్త లీడర్లు వాళ్ళు బంధువుల్ని ప్రోత్సహించారు దానికి విరుద్ధంగా గెలుపు కోసం పనిచేసిన ఆర్ ఆర్ రమేష్ ని ఎవరు ఎన్ని చెప్పినా నాకోసం పనిచేశాడు పార్టీ కోసం పని చేశాడని ఉద్దేశంతోనే రమేష్ పెద్దపీట వేసిన సంగతి అందరికీ తెలిసినదే అందరినీ కలిసి మెలిసి ఉండి అందరికీ న్యాయం చేస్తాడని నమ్మకంతోనే అవకాశం కల్పించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జేఈ హేమ్లా నాయక్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రి మల ప్రభాకర్ చౌదరి, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, జింకల సంజీవ ఎదురూరు భాస్కర్ నాయుడు, నారాయణస్వామి, రామకృష్ణ ,సుంకప్ప, శ్రీనివాసులురెడ్డి, హమాలీ గోపాల్ ,రామాంజనేయులు,అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి పండుగ

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట అక్టోబర్ 19 సూర్యన్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్రంలో అయిదేళ్ల తర్వాత అభివృద్ధి పండుగ మొదలైందని,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



టతాతయ్యఉః అన్నారు.కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పల్లె పండుగ "కార్యక్రమంలో భాగంగా శనివారం జగ్గయ్య పేట నియోజకవర్గం, పెనుగం చిప్రోలు మండలంలోని అనిగండ్ల పాడు గ్రామంలోని 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం పనులకు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు,,గ్రామ సర్పంచ్,మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య భూమి పూజ కార్యక్రమం చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే,కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేస్తూ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతును ఆదుకోండి

**పామిడి అక్టోబర్ 19 సూర్య న్యూస్** మండల పరిధిలో ని రామగిరి తండా గ్రామానికి చెందిన రైతుఎల్ ఏ నాయక్ రెండు ఎకరాల పొలంలో వేరుశనగ పంట సాగు చేసుకున్న



వేరుశనగ పీకిన తర్వాత గత ఐదు రోజుల నుంచి వర్షం రావడంతో పొలంలోని వేరుశనక్కాయలు మొలకలు దాదాపు రెండు లక్షల రూపాయలు నష్టం జరిగినది గత కొన్ని సంవత్సరాలు నుంచి రైతు తీవ్ర ఇబ్బందుల్లో ఉండే అప్పులు చేసుకుని సాగు చేస్తే చివరకు ఏదో ఒక రూపాన నష్టాలు జరుగుతున్నాయి సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని
# కఠినంగా శిక్షించాలి

### వినతిపత్రం అందించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు

**మణుగూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లందు మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా



ఖండించాయి. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకత్వం పిలుపులో భాగంగా శనివారం మణుగూరు డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మణుగూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో డిఎస్పీ రవీందర్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న నిట్టా సుదర్శన్ పై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్) మణుగూరు డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న కావాలని కేసులు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన, అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకును నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి వారిపై పోలీసు వారు దృష్టి సారించి తొందరపడి కేసులు పెట్టకుండా విచారణ జరిపించి కేసులు నమోదు చేయాలని మాచర్ల శ్రీనివాస్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకులు కృష్ణ మోహన్, శ్రీహరి, కనుకు రమేష్, రామిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట్, నాయకులు మిట్టపల్లి శ్యామ్, రాజేంద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ దళితులకు చంద్రబాబు అన్యాయం

### చట్టాలు ఉన్నపటికి అమలు చేయని అధికారులు ...అభివృద్ధికి నోచుకోని ఏజెన్సీ దళితవాడలు

**జీలుగుమిల్లి అక్టోబర్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శనివారం దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో 1/59 ,1/70 చట్టానికి ముందు నుంచే నివాసం ఉంటున్న దళితులకి పక్క స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవించే హక్కు ఉంది. ఈ చట్టాలు అమలు లోకి వచ్చిన తరవాత వలసలను నిరోధించ మంది గిరిజనులకు గిరిజనేతర్లకి మధ్య భూ భదలాయింపులకు నిషేదం విధించింది తప్ప ఉన్న వారిని వెళ్ళిపొమ్మని ఎక్కడ చెప్పలేదు ఈ చట్టాలకు ముందు తరవాత కొన్ని జీవోలు వచ్చినవి వాటిని తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత దళితులు అభివృద్ధి చెంది పోయారు అని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కోర్టులకు వెళ్లి రద్దు చేపించారు ఆ తరువాత జీవో నెంబర్ 3 తీసుకొచ్చి భారత దేశంలో 5%ష్ట్ర% షెడ్యూల్డు ఏరియాలో గాని ఈశాన్య కొండ ప్రాంతాల అయిన 6%ష్ట్ర% షెడ్యూల్డు ఏరియా లో గాని 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదు కేవలం ఇది అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓటు బ్యాంక్ రాజకీయం కోసం చేసిన కుట్రే ముమ్మాటికీ అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ విధంగా 20 యేండ్ల దళిత గిరిజనేతర నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలకు గండికొట్టి తీరని అన్యాయం చేశారు. గతంలో ప్రతి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థల ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న దళితులకు 5 శాతం ఉన్న ఆ రిజర్వేషన్లు రద్దు చేశారు. ఈ విధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న దళితులను అభివృద్ధికి, సామాజిక న్యాయానికి దూరం చేసి దళితుల ఉనికి ప్రశ్నార్థకం అయ్యేటట్లు చేసారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ హయంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అన్ని కులాల పేధవారి అందరికీ ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన చరిత్రని కూడా



తెలుగుదేశం ప్రభుత్వం రద్దు చేసి జీవించే హక్కుని కాల రాశారు. 2006 అటవీ హక్కుల చట్టం ఏం చెబుతుంది ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే సాంప్రదాయ అటవీ నివాసులందరికి (ట్రెడిషనల్ డివెల్లర్స్) కి పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వమని ఆ చట్టం తెలియ జేస్తుంది అంటే ఈ ప్రాంతంలో కూడా జీవించే హక్కు ఉంది అనేగా అర్థం అలాంటప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఇళ్లు కట్టుకోకూడదు అనటం చట్ట విరుద్ధమేగా 1917 భూ బదలాయింపు చట్టం బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చేటప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో నివసించే మాల,మాదిగ,రెల్లి కులస్తులను కొండ గిరిజనులుగా గుర్తించారు అప్పట్లో స్వతంత్ర భారత దేశ పాలకులేమో షెడ్యూల్ కులాలుగా విభజించి ఏటువంటి హక్కులు లేకుండా దళితులని నిర్వీర్యం చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో షెడ్యూల్ కులాల్లో ఉన్న ఒక మా సోదర వర్గం అయిన (మాలలను) వాల్మికీలు ఎస్టి లుగా గుర్తించారు. అదే ఏలూరు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాలలను షెడ్యూల్ కులాలుగా ఎస్సీ లుగా పరిగణించబడుతున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశ్చిమ ఏజెన్సీ నుండి శ్రీకాకుళం ఏజెన్సీ వరకు మాదిగలను షెడ్యూల్ కులాలుగా మాత్రమే. చూస్తున్నారు అంటే ఇది పూర్తిగా ఏజెన్సీ దళితులను పూర్తిగా అణచి వేసే కుట్ర ఆనాడే అంకురార్పణ చేశారు. షెడ్యూల్డు ప్రాంతాల్లో రాజకీయంగా అణచి వేశారు చట్టాన్ని సాకుగా చూపించి .ఇన్ని రకాలుగా అణచి వేతకు గురవుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యంగా ఫలాలు అందనీయకుండ అడ్డుకున్న అప్పటి తెలుగు దేశం పార్టీ. భారత దేశానికి స్వాతంత్య్రం వచ్చిన ఏజెన్సీ ప్రాంతంలో నివసించే దళితులకు మాత్రం ఈ నాటికీ స్వాతంత్రం రాలేదు అంటే మనం ఎంత దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నామో దళిత ప్రజలారా ఆలోచన చేయాలి మన బిడ్డల బవితకై రాజ్యంగా ఫలాలు .రిజర్వేషన్లు హక్కులు అనుభవించాలి ఆ దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న దళితులు దళిత మేదవులు విద్యార్థులు ఆలోచించండి.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సుప్రీం కోర్టు కొట్టివేసిన జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించే కార్య క్రమం చేయబోతోంది దీన్ని మనం తీవ్రంగా ఖండించే విధంగా ఉద్యమానికి సిద్దంగా ఉండాలి అన్ని ఏజెన్సీ జిల్లాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా త్వరలోనే ఏజెన్సీ లో ఉన్న మాల, మాదిగ, రెల్లి ఇతర కుల వృత్తులు చేసుకునే వారిని గిరిజనులుగా గుర్తించే విధంగా పోరాటం చేయాలి పోరాటం ద్వారానే హక్కులు సాధించుంటాం అన్నారు.

సూర్య

ఆదివారం 20 అక్టోబర్, 2024

# ఇసుక ర్యాంపులు పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి.నిశాంతి



**ఆత్రేయపురం అక్టోబర్19 సూర్య న్యూస్** మండలంలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక ర్యాంపులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. శనివారం ఆత్రేయపురం, పులిదింది, వద్దిపర్రు గ్రామములలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ . పి నిశాంతి , పరిశీలించి తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రాజేశ్వరరావు, గోదావరి ప్రధాన పనుల విభాగం ఏఈ, మైన్స్ డిపార్ట్మెంట్ పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### దుత్తలూరు మండలం లో భారీ వర్షాలు కురిసిన కారణంగా

# పలు చోట్ల ఉగ్రరూపం దాల్చిన వాగులు వంకలు

**నీరు అధికంగా పారుతున్న సంఘటన స్థలాల వద్దకు ఎవ్వరూ వెళ్ళవద్దని హెచ్చరిక**

**ఆయా ప్రాంతాల్లో నీటి ఉధృతిని పరిశీలించిన ఎస్సై ఆదిలక్ష్మి**

**దుత్తలూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** గత వారం రోజులుగా తుఫాను ప్రభావం వలన జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో దుత్తలూరు మండలం లోని కొన్ని చోట్ల



వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించడంతో దుత్తలూరు ఎస్సై పి ఆదిలక్ష్మి శనివారం ఆయా సంఘటనా స్థలాలకి చేరుకుని నీటి ఉధృతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పి ఆదిలక్ష్మి మాట్లాడుతూ తుఫాను ప్రభావం తో భారీ వర్షాలు పడిన నేపథ్యంలో నీటి ఉధృతి అధికంగా పారుతుండడంతో మండలం లోని పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఎవ్వరూ కూడా చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, బ్రిడ్జీల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఇబ్బంది కరమైన పరిస్థితులు ఉంటే వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### వింజమూరులో ముక్కాల గంట

# ముంచెత్తిన వాన

**నీట మునిగిన బీసీ కాలనీ జిబికేఆర్ ఎస్టీ కాలనీ**

**నీట మునిగిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**వర్షానికి నీట మునిగి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి మూడు దశలుగా నివేదిక తయారు చేయమని అధికారులకు ఆదేశం**

**చేనేత వస్త్రాల మగ్గాల గుంటలను పరిశీలించి స్వయంగా మహిళలతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**అధైర్య పడకండి అండగా ఉంటా భరోసా కల్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**యుద్ధ ప్రాతిపదికన ఇళ్లలోని నీటిని బయటకు పంపించేందుకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులకు ఆదేశాలు**


**వింజమూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం రెండు రోజుల తరువాత శనివారం ఉదయం ముక్కాల గంట సేపు కుండపోత వర్షంతో వింజమూరు



మండలాన్ని ముంచెత్తింది. దీంతో పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చెరువులలోనికి భారీగా వరద నీరు చేరింది. ఆ తర్వాత కూడా జల్లులు పడుతూనే ఉన్నాయి. కుండ పోత వర్షానికి వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ ఎస్టీ కాలనీ అలాగే బీసీ కాలనీ లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. సుమారు 100 ఇళ్లల్లోకి నీరు చేరింది. మండల అధికారులు, పంచాయతీ అధికారులు, మండల తెలుగుదేశం నాయకులు, సర్పంచ్ వర్షపు నీటిని బయటకు పంపించేందుకు తీవ్రంగా శ్రమించారు. జెసిపి ల సహాయంతో కాలువలు తీసి యుద్ధ ప్రాతిపదికన నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బీసీ కాలనీ మరియు జిబి కే ఆర్ ఎస్టీ కాలనీలలో స్వయంగా వరద నీటిలోనికి దిగి నీట మునిగిన ఇళ్లను మగ్గాలను ప్రవాహాన్ని స్వయంగా తమ ఫోన్ లో ఫోటోలు తీసి ఉన్నత అధికారులకు పంపించారు. జిల్లా అధికారులతో స్వయంగా చరవాణి ద్వారా మాట్లాడారు. మహిళలతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నీట మునిగిన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అధైర్య పడకండి అండగా ఉంటానని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. వర్షపు నీటిని బయటకు పంపించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అక్కడికి వచ్చిన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో ని సీతారాంపురంలో కోతకు వచ్చిన వరి పంట నేలమట్టం అయ్యి దెబ్బతిన్నదని, అంతకుమించి పెద్దగా నష్టం జరగలేదన్నారు. శనివారం ఉదయం కురిసిన వర్షానికి పలు చోట్ల లోతట్టు ప్రాంతాలలో ఇల్లు నీట మునిగాయని, వాటన్నిటిని కూడా పరిశీలించడం జరిగిందన్నారు. వర్షం కురుస్తున్నందున అధికారులు పర్యవేక్షిస్తూనే ఉండాలని తెలిపారు. వింజమూరు లోని బీసీ కాలనీలో సుమారు 120 ఇల్లు నీట మునిగినట్లు అంచనా వేశారు. వాటిని మూడు దశలుగా నివేదిక తయారు చేయాలని అధికారులకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నష్టపరిహారం అందించేందుకు, కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం పునరావాస కేంద్రాలలో ఆహారం అందించడంతోపాటు, వారికి అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కనుక ప్రజల కూడా అప్రమత్తంగా ఉండి ఏమైనా ఇబ్బందులు ఉంటే మండల అధికారులకు తెలియజేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జూపల్లి రాజారావు, నీలం పెరుమాళ్ళ సర్పంచ్, సృజన ఎంపీటీసీ సభ్యురాలు, యాకసిరి భవాని వాణి తెలుగుదేశం నాయకురాలు, జయలక్ష్మి తహసిల్దార్, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్, ఇరిగేషన్ డి ఈ రమణారావు, ఏఈ మహేంద్ర ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

**హిందూపురం అక్టోబర్ 19సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని మైదుగోళం గ్రామం లొ ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం శనివారం మైదుగోళం గ్రామం నందు సర్పంచ్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహమూర్తి, ఈ ఒ ఆర్ డి ఆనంద్, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు అందరూ హాజరై ఎంతో కాలంగా మైదుగోళం రహదారి పూర్తిగా దెబ్బతిన్నందున నూతనంగా మైదుగోళం గ్రామమునకు రోడ్డు మంజూరు చేసినందుకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలియజేస్తూ మేము బాలకృష్ణ మంచి పనులు చేస్తున్నందుకు ఎంతో ఆనందం ఉంది, ఆయన కు రుణపడి ఉంటామని గ్రామపెద్దలు తెలియజేశారు.

## నిత్యావసర వస్తువులు పక్కదారి పడితే...

# 6A చట్టం ద్వారా కఠిన చర్యలు

**రేషన్ డీలర్ల నియామకల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్ కందిపప్పు ఉల్లి విక్రయాలు:ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 19 సూర్య న్యూస్** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీచేసే నిత్యావసర వస్తువుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించబోమని అక్రమలకు పాల్పడితే 6%ూా% చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలో నూతన రేషన్ దుకాణాల ఏర్పాటుకు డీలర్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్ కందిపప్పు ఉల్లి విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ డా నిధి మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు నిత్యావసర వస్తువుల పంపిణి డీలర్ల నియామక ప్రక్రియపై శనివారం ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా రెవెన్యూ పౌర సంబంధాల శాఖ అధికారులతో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ ప్రజాపంపిణి వ్యవస్థపై అధికారులు మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్డుదారులకు పంపిణి చేయాల్సిన నిత్యావసర వస్తువులను సకాలంలో ప్రతి ఒక్కరికి పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యావసర వస్తువులు పక్కదారి పడుతున్నట్లు గుర్తిస్తే ఉపేక్షించేది లేదని 6%ూా% చట్టం ద్వారా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గత మూడునెలలలో నిత్యావసర వస్తువుల పంపిణిలో అవకతవకలకు పాల్పడిన వారిపై 6%ూా% చట్టం కింద 54 కేసులను నమోదు చేయడంతో పాటు 627 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు రెవిన్యూ అధికారులు వారి పరిధిలో రేషన్ దుకాణాలలో ప్రతి వారం తనిఖీలు నిర్వహించి రేషన్ దుకాణాల నిర్వహణపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నిత్యావసర వస్తువుల పంపిణి వాహనాల (ఎండియు)లపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు సజావుగా



పంపిణి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్డుదారుల సౌకర్యార్థం 800 కార్డులు పైపడిన రేషన్ దుకాణాన్ని రెండు దుకాణాలుగా విభజించి రేషన్ పంపిణి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అదనంగా 82 రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు రేషన్ దుకాణాల ఏర్పాటుకు డీలర్లను నియమించవలసి ఉందని ఇందుకు సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు వారి పరిధిలో ఏర్పాటు చేయనున్న కొత్త డీలర్ల నియామకానికి ఈ నెల 20న నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 5న వ్రాతపరీక్ష నిర్వహించడం జరుగుతుందని అనంతరం 7వ తేదీన మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులైన డీలర్ల నియామక ప్రక్రియ 12వ తేదీన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**రేషన్ దుకాణాలలో బియ్యంతో పాటు జొన్నల పంపిణి ..** నిత్యావసర సరుకుల పంపిణిలో భాగంగా రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు జొన్నల పంపిణికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా సంబంధిత అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ దుకాణాలలో కార్డుదారులకు బియ్యంతో పాటు మూడు కేజీల వరకు జొన్నలను ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు వారి అభిరుచి మేరకు బియ్యానికి బదులు మూడు కేజీల వరకు జొన్నలు ఉచితంగా పొందే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. జొన్నల పంపిణీకి అవసరమైన ఇండెంట్ లు డీలర్ల నుంచి సేకరించి పంపిణికి సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు బహిరంగ మార్కెట్లలో నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో భాగంగా జిల్లాలోని అన్ని రైతు బజార్లలో వంట నూనెలు, కందిపప్పు ఉల్లి అందుబాటులో ఉంచి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లలో రూ.125 ధర ఉన్న పామయిల్ ను 110 రూపాయలకు, 135 రూపాయల ధర ఉన్న సన్ ఫ్లవర్ ఆయిల్ ను 124 రూపాయలకు, కిలో 150 రూపాయలకే కందిపప్పు వినియోగదారులకు విక్రయించేలా పర్యవేక్షించాల న్నారు. సమావేశంలో విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, డిఆర్వో వి. శ్రీనివాసరావు అసిస్టెంట్ కలెక్టర్ శుభమ్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు డీఎస్వో పాపారావు, ఆర్డీవోలు కె. చైతన్య, మాధురి మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

### గ్రామాలు అభివృద్ధి చెందాలంటే

# తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**కుందనగుర్తిలో 20 లక్షల సిసి రోడ్లకు భూమి పూజ**

**కుందనగుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 19 సూర్య న్యూస్** మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ కూటమిప్రభుత్వంతోనే సాధ్యమని కుందన గుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమం చిప్పగిరి మండలం కుందనగుర్తి గ్రామపంచాయతీ యందు గ్రామ సర్పంచ్ పురుషోత్తం ఆధ్వర్యంలో కుందనగుర్తి గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ కింద పనులకు భూమి పూజ చేశారు. ముట్లూరు శ్రీరాములు ఇంటి నుంచి, కురువ రామచంద్ర ఇంటి వరకు సిసి రోడ్లు మరియు డ్రైనేజ్ లు 10 లక్షలు మరియు ఆంజనేయస్వామి దేవాలయం నుంచి మటం వరకు 10 లక్షలు సిసి రోడ్లు మరియు డ్రైనేజీ లకు భూమి పూజ నిర్వహించారు. అలాగే గోకులం షెడ్లు కూడా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శిలు రామాంజనేయులు , నాయక్, ఉపాధి హామీ ఏపీవో జుబేర్ అహ్మద్,గ్రామ పెద్దలు కొండ ఆంజనేయులు కొండ రామ గోవిందు ,శావాల వెంకటపతి ,కందిబేళ్ళ కిష్టప్ప ,కొండ రామాంజనేయులు, కురువ నాగరాజు, హెూండా హేమాంజనేయులు ,పెద్ద పుల్లన్న, నెట్టప్ప ,గ్రామ పెద్దలు , సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.





# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**:ఎంపీడీవో మహబూబ్ దౌల**



**మహానంది అక్టోబర్ 19సూర్య న్యూస్:** మండలం లోని గ్రామాల్లోని సచివాలయాల్లో ఆధార్ సేవలను విద్యార్థులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ దౌల శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల గాజులపల్లె-2. 22,23, తిమ్మాపురం 24, బుక్కాపురం 25, తేదీలలో, సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు. చిన్న పిల్లల నమోదు, పేరు, అడ్రస్ మార్పులు, చేర్పులు వంటి వాటిని ప్రత్యేక మొబైల్, చేసుకోవచ్చన్నారు. నాలుగు రోజులపాటు గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఊబలంక ఇసుక ర్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్

**ఆత్రేయపురం అక్టోబర్ 19 సూర్య న్యూస్** రావులపాలెం మండలం ఊబలంక గ్రామములో గల ప్రతిపాధిత ఇసుక ర్యాంపు ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్



మహేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఇసుక విధివిధానాలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ ఆర్డిఓ బి ఎమ్ ముకలేశ్వర రావు, తహసీల్దార్, పి సుజాత, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కప్పట్రాళ్లలో యురేనియం తవ్వకాల ను అడ్డుకుంటాం

**: సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్**

**దేవనకొండ అక్టోబర్ 19సూర్య న్యూస్** మండల పరిధిలోని కప్పట్రాళ్ల మరియు పరిసర ప్రాంతాల్లోని అటవీ మరియు బంజరు భూములలో ప్రభుత్వం తలపెట్టిన యూనియన్ తవ్వకాలను ప్రజల తరఫున ప్రజలతో కలిసి అందరి భాగస్వామ్యంతో అడ్డుకుంటామని ప్రజల జీవితాలతో చెలగాటమాడే చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. యురేనియం తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చారని వార్తల నేపథ్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, నారాయణ, జిల్లా నాయకులు వీరశేఖర్ తో కూడిన పార్టీ బృందం శనివారం నాడు కప్పట్రాళ్ల మరియు గ్రామ రెవెన్యూ పరిధిలోని పొలాలను పరిశీలించి కప్పట్రాళ్ల లో గ్రామస్తులతో మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడాలి గాని కార్పొరేట్ సంస్థ లాభాల కోసం ప్రయత్నం చేయరాదన్నారు, యురేనీయం తవ్వకాల వలన కప్పట్రాళ్ల మరియు పరిసర ప్రాంతాలలోని అనేక గ్రామాల ప్రజల ప్రాణాలకు ఆస్తులకు రక్షణ ఉండదని యురేనియం ఆక్సిజన్లో కలిస్తే తీవ్ర మార్పులు జరిగి వాతావరణం నీరు కలుషితమై పెద్ద ఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రమాదకరంగా ఉన్న యూనియన్ తమకాల ఆలోచనలు ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు కప్పట్రాళ్లలో యురేనియం నిక్షేపాలు నిర్ధారణ కోసం తవ్వకాలకు అనుమతి లభించిందన్న సమాచారంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు యురేనియం నిక్షేపాల నిర్ధారణ కోసం 68 బోర్ల తవ్వకాలకు కేంద్రం అనుమతి ఇచ్చినట్టు సమాచారం ఉందని కప్పట్రాళ్ల





రిజర్వు ఫారెస్ట్ లో 6.8 హెక్టార్లలో తవ్వకాలకు అనుమతి ఇచ్చారన్న వార్తలు భయాందోళన కు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. యురేనియం తవ్వకాల ప్రతిపాదనలపై గతంలోనే కప్పట్రాళ్ల వాసుల వ్యతిరేకత వ్యక్తం చేశారని అయితే ప్రజలను మభ్యపెట్టి అధికారులు తాము చేస్తున్న సర్వే మైనింగ్ కొరకు మరియు అటవీ అభివృద్ధి కొరకు అని మభ్య పెట్టారని ఇక్కడ స్థానిక యువకులకు ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మాయ మాటలు చెప్పారని వారు పేర్కొన్నారు తాజాగా మళ్లీ ఆ ప్రతిపాదనలు తెరపైకి రావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అణు విద్యుత్ ఉత్పత్తిలో, అణ్వాయుధాల తయారీలో ఉపయోగించే యురేనియం అత్యంత ప్రమాదకరమని యురేనియం ఉన్న చోట మొక్క కూడా మొలవదని భయంకర పరిస్థితిలో ఆ ప్రాంతంలో ఉంటాయని పేర్కొన్నారు కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో యురేనియం నిక్షేపాలు సర్వే కోసం బోర్ల తవ్వకాలకు ప్రయత్నిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. యురేనియం నిల్వలు అంచనా వేసేందుకు జరిపే తవ్వకాల వల్ల కప్పట్రాళ్ల అటవీ ప్రాంతం మొత్తం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు..భూగర్భ జలాలు, తాగునీరు విషతుల్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరుదైన జీవరాసులతో పాటు వృక్షసంపద ప్రమాదంలోపడి జీవవైవిధ్యం దెబ్బతింటుందనే ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మరియు ప్రజాసంఘాల నాయకులు అశోక్ భాషా సూరి మార్కండేయులు కప్పట్రాళ్ల గ్రామస్తులు కౌలుట్లయ్యఎర్ర, చిన్న కాలుట్లయ్య రంగడు గిడ్డయ్య తో పాటుగా చాలామంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ సమస్యలును పురస్కరిస్తాం

**హలహర్వి అక్టోబర్ 19 సూర్య న్యూస్ :** రీ సేర్వే చేసిన భూ సమస్యలును పరిష్కారం చేస్తామని తహశీల్దార్ నజ్మా బాను,రి సర్వే ఉపా తహశీల్దార్ బ్రహ్మయ్య



అన్నారు.శనివారం హలహర్వి మండలం మచునూరు గ్రామంలో గ్రామం సభ నిర్వహించారు.రి సర్వేలో భూ సమస్యలుంటే రైతులు దరఖాస్తులు అందించాలని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులుకు న్యాయం చేస్తామనిఅన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీప్యూటీ ఇన్స్పెక్టర్ భాస్కర్,సర్వేర్ రోజు,విఆర్ఓ కాశీం, లింగప్ప ,రాఘవేంద్రరావు, వీరాంజనేయులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**ప్రొద్దుటూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం వారు మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని శనివారం ఉదయం హెూండా షోరూం ప్రక్కన గణేష్ నగర్ కాలనీ నందు 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ నందు పులిచెర్ల సుజాత(36) అనే మహిళ ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో



మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,సుబహన్ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్,అహమద్ హుస్సేన్,కృపా అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,సురేష్, మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 82972 53484, 9182244150 సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

## బ్రహ్మేశ్వరం లో రీసర్వే గ్రామ సభ

**దుత్తలూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** జిల్లా కలెక్టర్ అలాగే ఆర్డీవో ఆదేశాలు మేరకు దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం లోని ప్రభుత్వ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో




శనివారం రీసర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బ్రహ్మేశ్వరం లో రీసర్వే పూర్తి అయిన ప్రాంతం గా తహశీల్దార్ వై నాగరాజు తెలిపారు.అలాగే ఈ ప్రాంతంలో ఏదైనా సమస్యలు విస్తీర్ణం తేడాలు, పట్టాదారు పేర్లు, జాయింట్ ఎలక్ట్రిమ్స్,ఇటువంటి చిన్న చిన్న లోటు పాట్లు ఏమైనా ఉన్నట్లయితే ఆ యొక్క సమస్య ని కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించుకొను నిమిత్తము ప్రభుత్వము మరొక సారి ఈ అవకాశం కల్పించిందని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రెవిన్యూ మినిస్టర్, అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం జరిగిన గ్రామ సభ లో 4 అర్జీలు వచ్చాయని అందులో 3అర్జీలు రీసర్వే సంబంధించి ఒకటి జాయింట్ ఎలక్ట్రిమ్స్ చేయమని వచ్చారని చెప్పారు.మొత్తం మన మండలంలో ఐదు గ్రామాలు రీసర్వే అయిపోయినవని తెలిపారు. ఇందులో భాగం గా తదుపరి కార్యక్రమాలు వివరాలు మేరకు 25వ తేదీ మందాల పల్లి ఆర్ బి ఎస్ కె లో , నవంబర్ 5వ తేదీ కొత్త పేట సచివాలయంలో, నవంబర్ 8వ తేదీ ఏరుకొల్లు గ్రామ సచివాలయం లో, నవంబర్ 12వ తేదీ నర్రవాడ లో షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల కోసం రి సర్వే చేస్తాం..కొనిరెడ్డి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** గత సంవత్సరం భూ వర్గీకరణ అంటూ చేసిన రీ సర్వ్ అవకతవకల కారణంగా అనేక మంది రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిసింది



.వారు సర్వే చేసిన సమయంలో రైతులు ఇంటి వద్ద లేకపోవడం, వేరే గ్రామాలకు వెళ్లడం ఇలాంటి కారణాలవల్ల భూమిని తమ ఇష్టారాజ్యంగా విభజించారు. దాంతో రైతులు అనేక తీవ్రంగా కష్టపడ్డారని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు. గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ చేపట్టిన రీ సర్వే ద్వారా భూముల క్రమబద్ధీకరణ సక్రమంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్ మాట్లాడుతూ కొందరు భూములు మరికొందరికి చెందినట్లు రికార్డు తయారైందని అలాంటి అవకతవకలు లేకుండా చేసేందుకే ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రతి ఒక్కరు ఆయా గ్రామసభల ద్వారా రి సర్వే చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్, మండల సర్వేయర్ వెంకటలక్ష్మి, ఆర్ ఐ లు, వీఆర్వోలు, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామ..రామ..మందిరం పక్కనే మద్యం షాపు..!



**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్19 సూర్యన్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో 89 వ మద్యం షాపు లక్కీ వైన్ షాప్ ను శ్రీ సీతారామ స్వామి మందిరం పది అడుగుల దూరంలోనే ప్రారంభించారు.ఈ రోడ్డు గుండానే సాయిబాబా గుడికి భక్తులు,బాలుర హైస్కూల్,చేగు,లిటిల్ ఏంజెల్,నాగార్జున స్కూల్స్ మరియు సమీప హాస్టల్స్ కి విద్యార్థులు వెళ్లుతుంటారు.విద్యార్థులకు,మహిళలకు ఇబ్బందికరంగా ఉంటున్నందున మద్యం షాపు ఇక్కడ ఏర్పాటుపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన ప్రభుత్వ ఉన్నతాధికారులు,స్థానిక అధికారులు వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని మద్యం షాపులఏర్పాటులనుగుడి,బడి,హాస్పిటల్స్,నివాస ప్రాంతాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పల్లెల్లో అభివృద్ధి సంబరాలు

### ఐదేళ్ల పాటు కనీస వసతులకు నోచుకోని పల్లెలకు మహర్దశ

### పల్లె పండుగ ద్వారా అభివృద్ధి ఫలాలు గ్రామ స్థాయికి అధికారం లోనికి వచ్చిన నాలుగు నెలలకే అభివృద్ధి పర్వం మొదలైంది

### గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విడవలూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** ఐదేళ్ల పాటు అభివృద్ధి ఆనవాళ్లే లేని పల్లెటూళ్లు పల్లె పండుగ కార్యక్రమంతో ప్రగతి







పథంలో దూసుకుపోతున్నాయన్నారు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విడవలూరు మండలంలోని ఇందిరా నగర్ మరియు వావిళ్ళ గ్రామాలలో 20 లక్షల వ్యయంతో నిర్మించ నున్న సిసి రోడ్లకు శంఖుస్థాన చేసి శిలా ఫలకాలు ఆవిష్క రించారు. మండల పరిధిలో 82 లక్షల వ్యయంతో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంఖుస్థాపన కార్యక్ర మంలో పాల్గొనేందుకు విడవలూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి జోరు వానను సైతం లెక్క చేయకుండా జనం ఎదురేగి స్వాగతం పలికారు. స్థానిక సమస్యల పై పలువురు వినతి పత్రాలు సమర్పిచారు. శంఖుస్థాపన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు గ్రామ స్థాయికి చేర్చాలి అన్న ఆశయంతో ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు.ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరో వైపు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌళిక సదు పాయాల కల్పనకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియి పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.దశల వారీగా రానున్న ఐదేళ్లలో ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సాగునీటి కాలువలలో విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో పూడిక తీసే కార్యక్రమం చేపట్టినందుకు విడవలూరు మండల రైతాంగం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ చేసారు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా ఎక్కడైనా రోడ్లు మరియు కాలువలకు గండ్లు పడి ప్రజలు అసౌక్యరానికి గురి కాకుండా రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇరిగేషన్ అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో అవసరమైతే విపిఆర్ ఫౌండేషన్ కు చెందిన ప్రొక్లైన్ వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. గత ఐదేళ్లుగా మౌలిక సదుపాయాల ఊసే లేని గ్రామాలలో దాదాపు 4500 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి తొలి దశలో భాగస్వామ్యం దక్కని గ్రామాలను గుర్తించి మలిదశలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రాధాన్యతా క్రమంలో ఒకటి ముందు ఉండొచ్చు మరొకటి తరువాత ఉండొచ్చేమో కానీ గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఉచిత ఇసుక, సూపర్ సిక్స్, బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ లాంటి ఎన్నికలలో యిచ్చిన ప్రతి హామీ అమలు దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. దీపావళి నుండి అక్క చెల్లెమ్మలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు తహసీల్దార్ కె చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, రాష్ట కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి యువ నాయకులు వంశీ కృష్ణా రెడ్డి, మండల నాయకులు ఆవుల వాసు, టిడిపి మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, వావిళ్ళ ఎంపిటిసి హరిరెడ్డి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, శ్రీనాథ్ యాదవ్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత ను నిర్మూలిద్దాం

### ఆడ మగ ఇద్దరు సమానమే

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 19 సూర్య న్యూస్** మండలం లోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి ఇందిరాప్రియదర్శిని మరియు డాక్టర్ ఆర్ వినోద్



కుమార్ ఆధ్వర్యంలో శనివారం కొర్రపాడు నందు బీసీ కాలనీ లో సమాఖ్య సంఘాల మీటింగ్ నిర్వహించారు అనంతరం పిసిపియన్ డిటి యాక్ట్ పైన ప్రజలందరికి అవగాహనా కార్యక్రమం మరియు ర్యాలీ ని నిర్వహించడం జరిగింది అలాగే ఆడపిల్లలకు 18సంవత్సరాలు మగపిల్లలకు 21సంవత్సరాలు సరైన వివాహ వయసు అని తెలిపారు . అదేవిధంగా ఎస్ పర్వీన్ విద్యాభోదకురాలు సరైన వివాహ వయసుపైన లింగ వివక్షత పైన చిన్న వయసు లో వివాహం చేయుటవలన వచ్చు సమస్యల పైన అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆరోగ్య పర్యవేక్షకులు బి. శ్రీదేవి, కె కేశవయ్య, డి. ఇందిరమ్మ సి సి, అనిమేటర్ నారాయస్వామి, ఆరోగ్య కార్యకర్త ఎస్ రామలక్ష్మి మరియు ఆశాలు రాములమ్మ, తిరుపాలమ్మ గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

### వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన

## రెవెన్యూ యంత్రాంగం

**మహానంది అక్టోబర్ 19 సూర్య న్యూస్:** మహానందిలోని ఈశ్వర్ నగర్ ప్రాంతంలో వివాదాస్పద స్థలాన్ని మండల రెవెన్యూ యంత్రాంగం శనివారం పరిశీలించింది.ఈ



ప్రాంతంలో గత కొన్ని రోజుల క్రితం ఒక మతానికి చెందిన వాటిని తొలగించడం వివాదాస్పదంగా మారడంతో దానిని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మరియు విఆర్ఓ చలమయ్య పరిశీలించారు. తొలగింపునకు సంబంధించి కొందరు గ్రామస్తులు మహానంది పోలీసులకు ఫిర్యాదు చేశారని సోషల్ మీడియా మరియు పత్రికల్లో రావడంతో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమై పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది.దీనిపై పోలీసులు కూడా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించినట్లు సమాచారం .దీనిపై మండల తాసిల్దార్ రమాదేవి వివరణ ఇస్తూ రెవిన్యూ రికార్డులు పరిశీలించిన అనంతరం చట్టపరంగా చర్యలుతీసుకుంటామన్నారు.

### పోరాటాల ద్వారానే...

## సమస్యల పరిష్కారం : యుటిఎఫ్

**నందవరం అక్టోబర్ 19 సూర్య న్యూస్** పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నాగమణి పేర్కొన్నారు. నందవరం



మండలం ముగతి ప్రాథమిక పాఠశాలలో స్వర్ణోత్సవ మండల మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు దేవసహాయం ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు.వారు మాట్లాడుతూ. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే ఏకైక మార్గమన్నారు. ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పాలకులు విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు. పాలకుల విధానాల ఫలితంగా విద్యారంగం అస్తవ్యస్తంగా తయారయ్యిందని విమర్శించారు. ఉద్యోగులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ హక్కును సైతం పాలకులు, కాలరాశారని ఆరోపించారు. 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగ నియామకాలు పొందిన వారికి పాత పెన్షన్ స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని రెండు దశాబ్దాలుగా ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని మాట ఇచ్చిన గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట తప్పి సిపిఎస్ కంటే దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఉద్యోగులకు మెరుగైన వేతనాలను ఇస్తామని మాట ఇచ్చి 11వ పిఆర్సి లో ఉన్న వేతనాల్లో కోత విధించి ఉద్యోగ, ఉపాధ్యాయులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు గా అబ్దుల్ రహేమాన్, అధ్యక్షుడు వెంకట్రాముడు, సహాధ్యక్షులు ఉసేనీ,పద్మావతమ్మ,ఆర్థిక కార్యదర్శి నరసింహులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శులుగా జె.రంగన్న,వినోద్ కుమార్, టి.నాగరాజు, సురేంద్రబాబు, ఇస్సాక్, ఇందిరమ్మ, మహబూబ్ భాష, సురేష్ మహిళావిభాగం కన్వీనర్ ఉమాదేవి, అడిటర్ కరాజు, జిల్లాకౌన్సిలర్స్ జె.ఎల్లప్ప, కె.భాగ్యరాజు, వీరుపాక్షి, పరమేష్, మహేశ్వరి, అకడమిక్ విభాగం కన్వీనర్ ఆంజనేయులు, ఎన్నుకున్నారు.

# వర్షపు నీరు వెళ్లే కాలువలో బీరు ఫ్యాక్టరీ మురుగు నీరు..!

### ఇవి నేరుగా చెరువులోకి..సోద్యం చూస్తున్న అధికారులు..?

**గోపాలపురం అక్టోబర్ 19 సూర్య న్యూస్:** మండలంలోని గోపవరం గ్రామానికి అనుకోని బీరు ఫ్యాక్టరీ ఉంది.ఫ్యాక్టరీలో వ్యర్థాలు వర్షం కురిసిన సమయంలో వర్షపు నీటి తో పాటు కొండ కాలువలోకి వదిలేస్తున్నారు.కొండకాలువ నేరుగా చెరువుల్లో చేరతాయి.మెట్ట ప్రాంతం కావడం వల్ల రైతులకు పంటలకు కూడా ఈ నీరే ఆధారం.గతంలో ఆ నీటిని త్రాగడం వల్ల కొన్ని పాడి గేదెలు కూడా చనిపోయిన దాఖలాలు ఉన్నాయి.గ్రామంలో కొందరు ఆ ఫ్యాక్టరీ నుండి ముడుపులు తీసుకొని గేదెలు చనిపోవడానికి ఆ నీరు కారణం కాదని వాదించారు.గేదెలు చనిపోయిన రైతుల బాధలు వర్ణనాతీతం. ఆసమయంలో పంచాయతీ వారు కల్పించుకొని నీటిని విడుదల చేయవద్దని చెప్పడంతో కొన్నాళ్ళు ఆపేశారు.తర్వాత మరలా షరా మాములే. ఈ నీటిని ఉపయోగిస్తే పంటచేలకు తెగుళ్ల వస్తాయని, పంట దిగుబడి తగ్గిపోతుంది అని కొందరు రైతులు బెంబేలు ఎత్తుతున్నారు. శనివారం మధ్యాహ్నం ఒక మోస్తరు వర్షం కురిసింది. ఇదే అదునుగా బీరు ఫ్యాక్టరీ వ్యర్థపు నీరు కాలువకు వదిలేసారు.కానీ అధికారులు సోద్యం చూస్తున్నారా అంటూ గ్రామ ప్రజలు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బీరా కంపెనీ పై



చర్యలు తీసుకోవాలని లేకుంటే అఫ్యాక్టరీ పై కేసులు పెట్టాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు.మరో పక్క కాలువ ఆక్రమణలకు గురౌతున్నా బడాబాబుల రాజకీయ రగడ చేసుకోవడమే తప్ప పరిస్కార మార్గం కనుగొనేందుకు ప్రయత్నించడం లేదు. ఎక్కువ మోతాదులో వర్షం కురిస్తే కాలువ ఇళ్ల మధ్య నుండి ప్రవహిస్తోంది. తద్వారా కొండలపై ఉన్న పాములు, కొండచిలువలు గ్రామంలో కి వచ్చి చేరుతున్నాయని కొందరు బయపడన్నారు. ఇప్పటికైనా మండలంలోని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్య



# దళితుల పెన్షన్లు తొలగింపుపై నిరసన

### తరతరాలు ఉన్న కుల వృత్తులపై వస్తున్న పెన్షన్ తొలగింపు

### మండలం లో నిరసన గళం వినిపించిన గ్రామల దళిత పెన్షన్ దారులు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 19 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలో డప్పు కళాకారులు చర్మ కార్మికులు పెన్షన్లను తొలగింపు పై జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి ఆధ్వర్యంలో నిరసన కంచికచర్ల మండల పరిధిలో పలు గ్రామాలలో ఉన్న మాదిగ మాల కులస్తులకు వారి వారి కులవృత్తులైన చెప్పులు కార్మికులు డప్పు కళాకారులకు గత ప్రభుత్వంలో అధికారులు పెన్షన్లు జారీ చేసారు నేడు సామాజిక సాధికారత సర్వే పేరుతో మండల పరిధిలో పలు గ్రామాలలో ఉండే చర్మ కార్మికులు డప్పు కళాకారులు కు చెందిన 692 పెన్షన్లను తొలగింపకు లబ్ధిదారులకు మండల పరిషత్ అధికారి వద్దనుండి నోటీసులు జారీ చేయబడ్డాయి. ఆ నోటీసులలో మూడు రోజుల్లో తమ ఆధారాలను సమర్పించవలసినదిగా నోటీసులో పేర్కొనడం జరిగింది దీంతో పెన్షన్ దారులలో ఆందోళన నెలకొంది అని అన్నారు గతంలో పెన్షన్ మంజూరు చేసే సమయంలో అప్పటి అధికారులు అర్హతలను పరిశీలించి అర్హుడైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేశారు. అదే అధికారులు నేడు సామాజిక సాధికారిక సర్వే పేరుతో పెన్షన్ దారులను అనర్హతగా ప్రకటించటం బాధాకరమని పెన్షన్ దారులు అన్నారు



సుమారు నాలుగు సంవత్సరాల నుండి పెన్షన్ ఆధారంగా చేసుకొని జీవనోపాధి పొందుతున్న దళిత కుటుంబాలు సామాజిక సాధికారత సర్వే పేరుతో పెన్షన్ తొలగింపు పై రోడ్డును పడనున్నాయి. గతంలో అధికారులు పరిశీలించే పెన్షన్ మంజూరు చేశారని సాధికార సర్వే పేరుతో పెన్షన్ తొలగింపు ప్రక్రియను నిలుపుదల చేసి యధావిధిగా పెన్షన్ దారులకు పెన్షన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మెమొరాండం ఇచ్చి నిరసన తెలియజేశారు. కంచికచర్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో డప్పు కళాకారులు చర్మ కార్మికులు పెన్షన్ తొలగింపు పై నిరసనగా స్థానిక ఎంపీడీవో కి మెమొరాండం ఇచ్చి అక్కడినుంచి భారీ ప్రదర్శనగా డప్పులతో నినాదాలు చేసుకుంటూ చెవిటికల్లు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రమేష్, ముప్పాళ్ళ శివాజీ బొక్క రవికుమార్, గండేపల్లి సర్పంచ్ రాయల నరసింహారావు, ప్రత్తిపాటి కృష్ణమూర్తి, నల్లపు శ్రీనివాసరావు, బంక విశ్రాంతమ్మ, మాదుగుల ఆంజనేయులు మండల పరిధిలోని నోటీసులు అందుకున్న వందలాదిమంది పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి

**హిందూపురం అక్టోబర్ 19 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ఉపకారాగారాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



జైలులో ఉన్న సౌకర్యాలు, ఉచిత న్యాయ సహాయం, నిందితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎంతమంది నిందితులు ఉన్నారు, ఏ ఏ కేసుల్లో ఉన్నారు, ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, జైలు లో ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు రికార్డులను పరిశీలించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబానికి దూరంగా ఉండాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా కుటుంబ మర్యాద కూడా ఉండదన్నారు. జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తన మార్చుకుని ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి అంజినాయక్, న్యాయవాదులు గోపాలకృష్ణ, నవేరా, అంజనమ్మ , లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

**చిలమత్తూర్ (రూరల్), అక్టోబర్ 19 సూర్య న్యూస్** మండల పరిధిలోని వీరపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం శనివారం లక్ష్మీపురం గ్రామం నందు రోడ్డు నిర్మాణం కు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి, నందిశప్ప, ఎంపీడీవో రమణమూర్తి ,మాజీ సర్పంచ్ చెన్నమ్మ నంజిరెడ్డి, బేకరీ గంగాధర, పంచాయతీ కన్వీనర్ రఘు, ఐటిడిపి ఆది,గంగిరెడ్డి,శంకర్ రెడ్డి, ఆదిరెడ్డి, లక్ష్మీదేవి, లక్ష్మీపురం గంగాధర సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా పరిష్కారం

### తాహసిల్దార్ నాగరాజు

**తుగ్గలి అక్టోబర్ 19 సూర్య న్యూస్** గ్రామసభల ద్వారా సత్వరమే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తుగ్గలి తహసిల్దార్ నాగరాజు అన్నారు. శనివారం మండల





పరిధిలోని రాతన సచివాలయం లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుండి వచ్చే నెల 15 వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగు తుందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు సామాన్య ప్రజలకు తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించడానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమకు ఉన్న రెవెన్యూ సమస్యలను అర్జీల రూపంలో గ్రామ సభల్లో అందజేసినట్లయితే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, విఆర్ఓ నాగేంద్ర రైతులు పాల్గొన్నారు.

### మద్యం సేవించి వాహనం నడిపిన 20 మందిని

## కోర్టు ముందు హాజరు పరిచిన ట్రాఫిక్ పోలీస్

**ఒక్కొక్కరికి 5000 చొప్పున, మరొక ఇద్దరికీ 1500 చొప్పున మొత్తం 93 వేల రూపాయల జరిమానా**

**జిల్లాలో ఈ నెలలో ఇప్పటివరకు 172 మంది పై ఓపెన్ డ్రింకింగ్ కేసులు**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన, ఓపెన్ డ్రింకింగ్ వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు**



**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 19సూర్య న్యూస్:** రాజమండ్రి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లా అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ బుక్ చేసిన జిల్లా పోలీసు వారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ జిల్లాలో ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కేసులు పెడతామని, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు.

## గోరంట్ల లో వైద్యుల కొరత తీర్చాలి

### జడ్పీకో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా

**గోరంట్ల అక్టోబర్ 19 సూర్య న్యూస్** గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యుల కొరత తీర్చాలని జెడ్పీ సమావేశం లో వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ దృష్టికి



జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎ.హెచ్. బాషా తీసుకు వచ్చారు. గతంలో ఏడుగురు వైద్యులు ఉండే వారని ప్రస్తుతం ముగ్గురే ఉండగా 2 డెప్యూ టెషన్ పై వచ్చి వెళుతున్నారని తెలిపారు,రెగ్యులర్ గా గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ లేరని చెప్పగా స్పందించిన మంత్రి సత్య కుమార్ డీఎంఅండ్ హెచ్ఓ తో చర్చించి, వెంటనే వైద్యుల నియామకం చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా జనాభా ఎక్కువగా ఉన్న మండలం,పట్టణం కావడంతో ఆసుపత్రి లో తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు,వెంటనే స్పందించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## రాతనలో పల్లె పండగ కార్యక్రమం

### సిసి రోడ్డు కు భూమి పూజ :హాజరైన నాయకులు

**తుగ్గలి అక్టోబర్ 19 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి "పల్లె పండుగలు" కార్యక్రమంలో




భాగంగా శనివారం రాతన గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో ఉప్పర గిడ్డయ్య ఇంటి దగ్గర సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి మనోహర్ చౌదరి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకటరమణ చౌదరి,ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్,బొందిమడల ప్రతాప్ యాదవ్,గ్రామ నాయకులు పత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఈరన్న స్వామి,కృష్ణమూర్తి చౌదరి,కాలయాచారి,మాజీ ఎంపీటీసీ సభ్యులు మారెన్న,మై రాముడు,రాతన కొత్తూరు కోటేశ్వరుడు,మామిళ్ళకుంట తిమ్మప్ప,గ్రామ కమిటీ అధ్యక్షుడు సంజీవ,మేకల లక్ష్మన్న, దేవేంద్ర,ఈరన్న,పెండేకల్ చాంద్బాషా,వీఆర్వో నాగేంద్ర, ఏపీవో హేమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## వానవోలులో పంట కోత ప్రయోగాలు



**గోరంట్ల అక్టోబర్ 19 సూర్య న్యూస్** మండలం లోని వానవోలు గ్రామ పంచాయతీ నందు వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఇద్దరు రైతుల పొలాలలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ పంట కోత ప్రయోగాలలో మండల వ్యవసాయ అధికారి బి .మునికృష్ణ, ఏ ఏఈ ఓ మల్లికార్జున,ఆర్ ఏస్ కే సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలు, మహిళా భద్రత, రహదారి భద్రత పై

## ప్రజలకు, విద్యార్థులకు అవగాహన

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 19సూర్య న్యూస్:-** రాజమండ్రి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా అంతట వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్



నేరాలు, మహిళా భద్రత, రహదారి భద్రత మరియు ఇంటి భద్రత పై ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

### రాష్ట్రంలో ఇసుక విధానంపై

## పలు విమర్శలు చేసిన జ్యేష్ఠ

**గోపాలపురం అక్టోబర్ 19 సూర్యన్యూస్:** ఎన్నికల హామీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి ఉచిత ఫ్రీ ఇసుక హామీని తుంగలో తొక్కారని మండలంలో వాదాలగుంట గ్రామానికి



చెందిన మాజీ పిసిసి కార్యదర్శి జ్యేష్ట సతీష్ అన్నారు. శనివారం మీడియాతో ముచ్చటించించిన ఆయన కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్న చందంగా ప్రభుత్వ పరిపాలన ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం గృహ అవసరాలకు సంబంధించిన ఇసుకను ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారని ఈ నేపథ్యంలో ఆన్లైన్లో గత వారం రోజులుగా ప్రయత్నిస్తున్న ప్రయోజనం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ఇసుక విధానంపై దృష్టి తగ్గించి విలాసవంతమైన మద్యం విధానంపై దృష్టి నిలిపారని ఆయన విమర్శించ్చారు. ప్రభుత్వం ఇసుక విషయం లో ఆరంభ సూరత్వం కనపడిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరుపున జేష్ఠ సతీష్ విమర్శించ్చారు. ఇలా పేదల కొత్తింటి కల కల్ల గానే మిగిలిపోతుంది అని వాపోయారు. ఇప్పటికే గృహ నిర్మాణ కార్మికులు వలస పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ తనిఖీ

**గోరంట్ల అక్టోబర్ 19 సూర్య న్యూస్** హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు టి. వాసుదేవన్ చైర్మన్ కం సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సమితి పెనుకొండ,ఏపీ ట్రైబల్ వెల్ఫేర్



రెసిడెన్షియల్ స్కూల్, పెనుకొండ, మరియు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , గోరంట్ల బాలికల హాస్టల్ లను హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు పెనుగొండ న్యాయ సేవా సమితి, సీనియర్ సివిల్ జడ్జి టి. వాసుదేవన్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జ్ టి. వాసుదేవన్ పిల్లల హాస్టల్ యందు ఉన్న వంటగదులను, వసతి గదులను, బాత్రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి వాసుదేవన్ హాస్టల్ ఉన్న వార్డెన్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పిల్లలకు అందవలసిన సంక్షేమాలు అన్ని అందుతున్నాయ లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఒక అర్జీ రూపంలో పెనుకొండ కోర్టు యందు ఉన్న మండల న్యాయ సేవా సమితి యందు ఫిర్యాదు చేసిన తక్షణమే సహాయక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరిస్తాం -ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

**మంత్రాలయం అక్టోబర్19 సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు సహకరిస్తామని వైసిపి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాంపురం , కాచాపురం గ్రామాల్లో ఆయన భూమి పూజ చేయగా బసాపురం గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు జి భీమారెడ్డి, ఖగ్గల్లు గ్రామంలో వైసిపి నాయకులు బాబురెడ్డి నాలుగు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు కింద రూ. 30 లక్షల మంజూరుతో సిసి రోడ్లు పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ శర్మ ఎంపిడిఓ శోభారాణి పంచాయతీ రాజ్ ఎఇ మల్లయ్య , ఎన్ ఆర్ ఇజియస్ ఎపిడి లోకేష్, ఎపిఓ తిమ్మారెడ్డి ఇసి సూర్య ప్రకాష్ ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ వెంకటరాముడు వైసిపి నాయకులు పెట్రోల్ బంక్ శీను కాంట్రాక్టర్ బంగారు బాబు ,గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామ సర్పంచ్ సచివా లయ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రీ సర్వే జరిగిన పొరపాట్లు
# పరిష్కరించుకోండి

**తాసిల్దార్ శ్రీధర్ మూర్తి**

**పామిడి అక్టోబర్ 19సూర్య న్యూస్** మండల పరిధిలో కొన్ని గ్రామాలు రి సర్వే చేసేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు ఉంటే పరిష్కరించేందుకే తాసిల్దార్ శ్రీధర్ మూర్తి



ఆధ్వర్యంలో గ్రామసభ అందులో భాగంగానే శనివారం అప్పాజీపేట దేవరపల్లి గ్రామాల యందు గ్రామసభ నిర్వహించి సర్వే వలన ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే రైతులు స్వయానా సమస్యలపై దరఖాస్తులు త్వరలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి విజయ్ మండల సర్వేర్ మురళి తాసిల్దార్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 28 వ తేదీ షాపుల బహిరంగ వేలం

**చిలకలూరిపేట అక్టోబర్ 19సూర్య న్యూస్** : పురపాలకసంఘమునకు సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ లు అయినటువంటి కాసువెంగళరెడ్డి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్



నందలి షాపురూము నెం.7,8 మరియు 9 (జనరల్ కేటగిరి), గాంధీ పార్క్ దక్షిణం వైపు షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 16 (జనరల్ కేటగిరి) , గాంధీ పార్క్ ఉత్తరం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.7(జనరల్ కేటగిరి), ప్రకాశం బిల్డింగ్ - 1 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.18(జనరల్ కేటగిరి), ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 15( జనరల్ కేటగిరి), %×ణూమీ-దీ దీూాజఖ% లకు బహిరంగావేలం నిర్వహించబడును.కావున సదరు షాపురూములను స్వాదినం చేసిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు గుత్తహక్కులను కల్పించుటకు గాను ది. 28.10.2024 అనగా సోమవారం ఉదయం 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమిషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని షాపురూముల బహిరంగావేలం పాటలు నిర్వహించబడును.

**గమనిక:-** మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

## మున్సిపల్ పరిధిలో...
# ఈనెల 22,25 వరకు ఆధార్ క్యాంప్

**చిలకలూరిపేట అక్టోబర్ 19సూర్య న్యూస్** పురపాలక సంఘ పరిది లోని పురప్రజలకు అందరికి తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆధార్ ఎన్రోలేమేంట్



కొరకు మరియు ఆధార్ నందు మార్పు లు చేర్పులు చేసుకొనుటకు ప్రజల సోకరార్ధ్యం చిలకలూరిపేట పురపాలక సంఘం లో స్పెషల్ ఆదార్ క్యాంపు నిర్వహించవలసినదిగా ఆదేశించియున్నారు, అందులో భాగముగా పట్టణము లో 4 స్పెషల్ ఆదార్ క్యాంపు కేంద్రాలు 1) RVS CVS High school 2)Saradha High School(A Block) 3) Saradha High School(B Block) 4) BRIG High School నందు ది.22.10.2024 నుండి ది.25.10.2024వరకు ఆధార్ ఎన్రోలేమేంట్ కొరకు మరియు ఆధార్ నందు మార్పు లు చేర్పులు చేసుకొనుటకు అవకాశము కల్పించియున్నారు కావున పట్టణ ప్రజలు అందరు ఈ దిగువ తెలిపిన సేవలు ఉపయోగించుకొనవలసినదిగా అనగా 1)కొత్త ఆధార్ ఎన్రోలేమేంట్(0-18)సంవత్సరముల లోపు వారికీ 2)డాక్యుమెంట్స్ అప్డేషన్ 3) బయో మెట్రిక్ అప్డేషన్ 4) అడ్రస్ మరియు జిల్లా ల మార్పులు వంటి ఆధార్ సంబంధిత సేవలను ప్రభుత్వం వారు నిర్దేశించిన రుసుము చెల్లించి పై తెలిపిన సేవలు వినియోగించుకోనవలసినదిగా తెలియజేయాడమైనది.

## 68 వ ఆంధ్రప్రదేశ్ అంతరి జిల్లాల ఎస్‌బిఎఫ్ అండ్
# షూటింగ్ టోర్నమెంట్








**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 19 సూర్య న్యూస్:** సంపత్ నగరం లో రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ నందు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన 68 వ ఆంధ్రప్రదేశ్ అంతరి జిల్లాల ఎస్ బి ఎఫ్ అండ్ షూటింగ్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని అలాగే ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మరింత తోడ్పడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం క్రీడా జ్యోతి ని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించడం జరిగింది.స్కూల్ యాజమాన్యం శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పాఠశాల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్ పూజలు



**మహానంది అక్టోబర్ 19 సూర్య న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో ఏ పి ఈ ఆర్ సి ఫైనాన్స్ మెంబర్ వెంకట రామా రెడ్డి పూజలు నిర్వహించారు. శనివారం కుటుంబ సమేతంగా మహానంది కి వచ్చిన వారికి టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి కండువాకప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.వారివెంట ఏ డి సుబ్రహ్మణ్యం, ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

### అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం...కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన ..జిల్లా ఎస్పీ

### విధినిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివి: జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కర్నూలు అక్టోబర్ 19సూర్య న్యూస్** విధినిర్వహణలో వివిధ కారణాలతో మరియు అసాంఘిక శక్తుల చేతిలో మృతి







చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ తెలిపారు.శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ముగ్గురు అమరవీరుల కుటుంబాలు , విధినిర్వహణలో మరణించిన 10 మంది పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు(బెనిఫిట్స్) జీవితభీమా, జిపిఎఫ్, పెన్సన్ గ్రాట్యూటి, ఎపిజిఎల్ ఐ, అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల గురించి, కుటుంబ స్థితి గతులు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. 1)మంత్రాలయం పియస్ - హెడ్ కానిస్టేబుల్ ఎస్.రమేష్ భార్య రాధ కి రూ. 1 లక్ష కార్పస్ ఫండ్ చెక్కు 2)ఆర్ముడు రిజర్వుడు హెడ్ కానిస్టేబుల్ పి. ఖాన్ భార్య నసీమ్ ఖాతున్ కి రూ. 1



లక్ష కార్పస్ ఫండ్ చెక్కులను జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే డిపిఓ సిబ్బందిని గాని,జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డిస్పీ జె. బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి,ఆర్ ఐ నారాయణ, పోలీసు సంఘం అధ్యక్షులునాగరాజు,డిపిఓ సూపరింటెండెంట్ లు, అమర వీరుల పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

### మండలంలో పలు గ్రామాలను సందర్శించి
## ప్రజలకు ధైర్యం చెప్పిన తాహశీల్దార్ వై నాగరాజు


**దుత్తలూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్** మండలంలో శనివారం పడినటువంటి భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు అయిన ముత్తరాసిపల్లి, ఏరుకొల్లు ,



కమ్మవారిపాలెం, దుత్తలూరు బీసీ కాలనీ లోని ఇళ్ళలోనికి నీళ్ళు రావడంతో సమాచారం అందుకున్న తాహశీల్దార్ వై నాగరాజు వెంటనే సంఘటన ప్రాంతాలకు చేరుకొని ఆయా ప్రాంతాలను సందర్శించడం జరిగిందని దుత్తలూరు మండల తాహశీల్దార్ వై నాగరాజు తెలిపారు. ఇవి లోతట్టు ప్రాంతాలు కాబట్టి వర్షం ఆగిన వెంటనే నీరు బయటకు వెళ్ళే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా ఎవ్వరు కూడా భయపడవద్దని వారికి ధైర్యం చెప్పడం జరిగిందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు లేవని అలాగే మండలంలోని ప్రజలకి రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ, సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్ మూడు శాఖల వారు మండల ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.అనంతరం ఈరోజు పడినటువంటి వర్షం పాతం 102.6 గా నమోదయిందని అన్నారు.

## బీజేపీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొన్న సోము వీర్రాజు

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 19 సూర్య న్యూస్:** భారతీయ జనతాపార్టీ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం లో భాగంగా రాజమండ్రి ఒకటవ డివిజన్ 101 వ పోలింగ్ బూత్ లో 100 పై బడిన సాధారణ సభ్యత్వాలు



పూర్తి చేసిన సందర్భంగా బిజెపి జాతీయ కార్యవర్గ సోము వీర్రాజుని రాజమండ్రి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొమ్ముల దత్తు చేతులమీదుగా క్రియాశీలక సభ్యత్వం అందచేయడమైనది.మండల అధ్యక్షుడు బండి సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వాల నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 2 వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా మొదలైన దని , మూడ దశల్లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతున్న దని , రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వాల నమోదు లో తూర్పుగోదావరి జిల్లా నాలుగోవ స్థానంలో ఉన్నదని , జిల్లా లో లక్ష పై సభ్యత్వాలు నమోదు చేయడంలో ఉత్సాహంగా పనిచేసిన కార్యకర్తల ను అభినందలు తెలియజేస్తూ జిల్లా లో మరింత సభ్యత్వ నమోదు జరిగేలా చురుగ్గా కార్యకర్తలు పనిచేయాలని పేర్కొంటూ , నా పోలింగ్ బూత్ కార్యకర్తలు పార్టీ ప్రాధమిక సభ్యత్వాలు చేసి నాకు క్రియాశీల సభ్యత్వానికి సహకరించి అర్హత కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆత్మకూరు అభివృద్ధి... భవిష్యత్ తరాల ప్రయోజనమే లక్ష్యం

### పారిశ్రామికంగా ఆత్మకూరు అభివృద్ధికి అపార అవకాశాలు

### నాయకులు, కార్యకర్తల సూచనలతో అభివృద్ధి పనులు..త్వరలోనే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభం

### ఆత్మకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు..పార్టీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి

### ఆత్మకూరు లో ఎన్టీఆర్ భవన్- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి... అనుమసముద్రంపేట, మర్రిపాడు మండలాల నాయకులతో విస్తృత సమావేశం

**నెల్లూరు అక్టోబర్ 19 సూర్య న్యూస్ :** సోమశిల, హై లెవెల్ కెనాల్, సంగం బ్యారేజ్ సాగునీటి ప్రాజెక్టులు, మూడు జాతీయ రహదారులు, రైల్వే లైను ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అన్ని రంగాల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో అనంతసాగరం, మర్రిపాడు మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి






సమావేశం నిర్వహించిన మంత్రి, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు,వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు.ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలో ఆలయాల మరమ్మతులకు 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. రూ 50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. అలాగే మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని చెప్పారు. రూ. 5 కోట్లతో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ల పై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అలాగే రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తన అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గోకులాలను మంజూరు చేశారని చెప్పారు.గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు.

**చురుగ్గా సభ్యత్వ నమోదు:-** ప్రతి ఒక్క కార్యకర్త కూడా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్ లో చెల్లించాలని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ భరోసాగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

**ఆత్మకూరు లో ఎన్టీఆర్ భవన్ పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యాలయ శాశ్వత భవనం నిర్మిస్తాం : మంత్రి ఆనం**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మే 27 నాటికి ఆత్మకూరులో శాశ్వతంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కంప్యూటర్లు, అర్జీల నమోదు, డేటా ఎంట్రీ, అర్జీల స్టేటస్... పూర్తిస్థాయిలో జవాబుదారీతనం ఉండేలా కార్పొరేట్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం : మంత్రి**

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారన్న మంత్రి, పారదర్శకంగా టెండర్ల ద్వారా లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ. 99 కే అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు ఏ అధికారి కూడా అడ్డుకోరు. ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.ఆత్మకూరు అభివృద్ధితోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు.ఈ సమావేశంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 20 అక్టోబర్, 2024

## ఓటర్ల జాబితా సవరణ (ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025)కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్ లను

# వెంటనే పరిష్కరించాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 19సూర్య న్యూస్** ఓటర్ల జాబితా సవరణ (ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025)కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్ లను వెంటనే



పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. శనివారం స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 అంశం పై ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29 వ తేదీన డ్రాఫ్ట్ రోల్ ప్రచురించాల్సి ఉందన్నారు.. ఈ సమయం చాలా కీలకం అని, ఈ లోపు ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం చేయవలసిన ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ప్రక్రియను జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్ లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 625,ఆదోని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 520, ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 375 క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని, అలాగే కోడుమూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, పాణ్యం నియోజకవర్గాలలో కూడా క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ పెండింగ్ లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి సంబంధించి 19 వేల వరకు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని ఇప్పటికే పూర్తి చేయాల్సి ఉండగా ఇంకా ఎందుకు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ ఏఈఆర్ఓ లను ప్రశ్నించారు. 30 రోజుల్లోపు వీటిని పరిష్కరించాల్సి ఉందని, 30 రోజులు దాటినా పెండింగ్ లో ఉంచిన ఏఈఆర్వో లకు వెంటనే నోటీసు లు ఇచ్చి వివరణ కోరాలని సంబంధిత ఈఆర్వో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశం పై ఈఆర్ఓ లు ఎప్పటికపుడు సమీక్షించుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, నిర్దేశించిన సమయం లోపు ప్రతి ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్స్లో పాణ్యం అసెంబ్లీ ఈఆర్ఓ, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని అసెంబ్లీ ఈఆర్ఓ మౌర్య భరద్వాజ్, పత్తికొండ అసెంబ్లీ ఈఆర్ఓ భరత్ నాయక్, కోడుమూరు అసెంబ్లీ ఈఆర్ఓ సందీప్ కుమార్, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఈఆర్ఓ నాసర రెడ్డి , మంత్రాలయం అసెంబ్లీ ఈఆర్ఓ విశ్వనాథ్, ఆలూరు అసెంబ్లీ ఈఆర్ఓ రాము నాయక్, డిఆర్ఓ చిరంజీవి, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి మెగా ఉద్యోగ మేళాలో

# 862 మందికి ఉద్యోగాలు

**చిలకలూరిపేట అక్టోబర్ 19సూర్య న్యూస్** యువత, నిరుద్యోగుల కోసం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, 862మందికి ఉద్యోగాలు లభించాయని



ప్రకటించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 2,427 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారిలో 472 మంది నేరుగా ఎంపికయ్యారని, మరో 390 మందిని షార్ట్ లిస్ట్ చేశారన్నారు. మొత్తం మీద రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో దాదాపు 30 శాతం మంది ఎంపికయ్యారని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారాయన. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్లో శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. టెక్ మహీంద్ర, టెలీపర్ఫామెన్స్, సదర్లాండ్, యాక్సిస్ ఎన్ఐఐటీ, టాటా స్ట్రైవ్, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, టాటా ట్రెంట్ లిమిటెడ్, పేటీఎం, ఎస్డీపీ గ్లోబల్ సర్వీసెస్, టీమ్ లీజ్ సర్వీసెస్, హీరో(ఎంఎంఎస్), డైకిన్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎంపవర్మెంట్ సర్వీసెస్, ఫోన్పే, అపోలో ఫార్మాసీస్ లిమిటెడ్, మెడ్ప్లస్, ముత్తూట్ గ్రూప్, ఎంఆర్ఎఫ్ టైర్స్ సహా మొత్తం 36 సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పాట్లోనే ఎంపికైన 472 మందికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి నియామక పత్రాలు అందజేశారు. మొత్తంగా ఉద్యోగ మేళాలో కొలువులు సాధించిన అందరికీ అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చదువులు లేనివారు ఎంతో ఉన్నతస్థాయికి చేరారని, ఆంగ్ల భాషపై పట్టులేనివారు కూడా శిక్షణ తీసుకుంటే ఉద్యోగం సాధించడం సులభమని సూచించారు. ఇప్పుడు మొబైల్లోనే ఎన్నో భాషలు నేర్చుకునే అవకాశ ం ఉందన్నారు. ఈ సానుకూలాంశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఐదేళ్లలో మొత్తం 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వ ం లక్ష్యంగా పెట్టుకుందన్నారాయన. అలానే ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసేందుకు విధానాలు తీసుకొస్తున్నట్లు సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. ఇదే సమయం లో ఉద్యోగ మేళాలో ఎంపికకాని వారి కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రుణ మేళాలు పెట్టి రూ.10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు 2 శాతం వడ్డీ, 30 శాతం రాయితీపై అందిస్తామన్నారు. పీఎంఈజీపీ కింద 12 పథకాలు ఉన్నాయని, నిరుద్యో గులు వాటిల్లో దేన్ని ఎంచుకున్నా సెక్యూరిటీ లేకుండా రూ.10 లక్షలు, సెక్యూరిటీతో రూ.40 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త పథకంలో భాగంగా ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కు పెట్టమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఆ పార్కుకు స్థానిక ఎమ్మెల్యేనే ఛైర్మన్గా ఉండాలని స్పష్టం చేశారన్నారు. పీఎంఈజీపీ కింద రుణాలు తీసుకుని ఈ పారిశ్రామిక పార్కుల్లో వ్యాపారాలు నడుపుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణాల సాయంతో యువత పట్టుదలతో కష్టపడి ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు.

## పాలకొమ్మ చెట్టు మున్సిపల్ స్థలాన్ని కాపాడండి: ఏపీ ఎమ్మార్పీఎస్



**నంద్యాల అక్టోబర్ 19సూర్య న్యూస్** మున్సిపాలిటీ శ్రీనివాస సెంటర్ నుండి నాగులకుంట రోడ్డునందు మున్సిపాలిటీ కి చెందిన స్థలంలో శతాబ్దాల చరిత్ర కలిగిన హైందవులు పవిత్రంగా భావించి పూజించే పాలకొమ్మ చెట్టు ఉన్న సర్వే నెం. 841 స్థలాన్ని కబ్జాదారుడు తప్పుడు సర్వే నెంబరు చూపించి నాడు నరికి వేయబడిన సదరు స్థలం తనదని మున్సిపల్ అధికారుల అండదండలతో అప్రూవల్ తెచ్చుకొని కోట్ల రూపాయలు విలువ చేసే పాల కొమ్మ చెట్టు ఉన్న స్థలాన్ని యదేచ్చగా తెలుగుదేశం నాయకులు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాడు..మాదిగలకు జీవనోపాధి ఉన్న పాల కొమ్మ చెట్టు స్థలం కబ్జాకు గురికావడం అన్యాయమని ఈ స్థలాన్ని కాపాడాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు రవికిరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన గళం విప్పారు. న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఈ నెల జరుగబోవు మున్సిపల్ సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.

# ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించేటమే లక్ష్యం

## 15 లక్షల రా నీటిని శుద్ధిచేసి ప్రజలకు నిరంతరం నీటి సరఫరా...సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు )

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 19 సూర్య న్యూస్:** గోదావరి నది పరివాహ ప్రాంతంలో ఉన్న నీటిని శుద్ధిచేసి నగర ప్రజలకు సకాలంలో అందించడమే తమ లక్ష్య మని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం పుష్కరాల రేవు వద్ద హెడ్ వాటర్ వర్క్స్ లో మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన టర్బన్ మోటార్ ను శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా మంచినీటికి అవస్థలు పడకుండా వారి దాహార్తిని తీర్చే దిశగా తమ కూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. వరదలు వచ్చి గోదావరికి నీటిమట్టం పెరిగినప్పుడు, వేసవి లో నీటిమట్టం తగ్గుముఖం పట్టిన సమయంలో పంపులు ఏ విధంగా పనిచేస్తున్నది లేనిది పరిశించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని, గతంలో ఇటువంటి పరిశీలన లేకపోవడం కారణంగానే నీటి సరఫరా లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి అధికారులతో రెండు సార్లు చర్చించి నాలుగు మోటార్లు అయిన 100 హెచ్ పి, 60హెచ్ పి, 40 హెచ్ పి పంపు సెట్లు ద్వారా నీటిని





వివిధ స్టేజీలలో శుద్ధిచేసి నీటిని ప్రజలకు అందజేయడం జరుగుతున్నదన్నారు. మున్సిపల్ అధికారులతో చర్చించి సబ్మెర్సిబుల్ మోటారు స్థానంలో 150 హెచ్ పి సామర్థ్యం కలిగిన వర్టికల్ టర్బన్ మోటార్లను అమరిస్తే ఎటువంటి వరదలు, వ్యర్థాలు అడ్డు పడినప్పటికీ నీటి శుద్ధి కి ఎటువంటి ముప్పు వాటిల్లదని ఆయన అన్నారు. 150 హెచ్ పి సామర్థ్యం కలిగిన వర్టికల్ టర్బన్ మోటారు అమర్చినందున 15 లక్షల రా నీటిని శుద్ధిచేసి ప్రజలకు నిరంతరం నీటి సరఫరాకు దోహదపడుతుందని ఆయన అన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఆరోగ్యకరమైన, సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. అమృత్ సర్ పథకం ద్వారా గతంలో వేసిన పైపులైన్లు ముఖ్యమైన మెయిన్ నీటి పైపులైన్లు మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. దీని ద్వారా రాజమహేంద్రవరం ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన నీటిని అందించగలుగుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు పలువురు స్థానిక నాయకులు, ఎలక్ట్రికల్ ఏఈ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వేలాది భక్తులతో కిటకిటలాడిన

# వాడపల్లి వెంకన్న ఆలయం

**అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు**

**భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ చక్రధర్**

**ఆత్రేయపురం అక్టోబర్ 19 సూర్య న్యూస్:** వేలాది భక్తులతో వాడపల్లి ఏడువారాల వెంకన్న ఆలయం కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల్లోనే రెండవ తిరుపతిగా పేరుగాంచిన అంబేద్కర్





కోనసీమ జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి గోవిందా గోవిందా అంటూ వారి ముక్కులు చెల్లించుకున్నారు. అలాగే,దివ్య క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల సంఖ్య అంతకంత పెరుగుతూ వస్తుంది. ముఖ్యంగా ఈనెల 21 నుండి 29 వరకు జరిగే మహోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాక్షాత్ ఎర్రచందన రూపిడిగా ఈ దివ్య క్షేత్రంలో వెలిసిన తరుణంలో వేలాదిగా భక్తులు ముందు రోజు క్షేత్రానికి చేరుకోనున్నారు. ఎర్రచందన రూపును దర్శించుకునేందుకు గత అర్ధరాత్రి 2 గంటల నుంచి భక్తులు క్షేత్రానికి చేరుకుని ఏడు వారాలకు సంబంధించిన ప్రదిక్షణలు ప్రారంభిస్తారు భక్తులు, ఆలయ పూజారులు ఉదయం 4 గంటల ప్రాంతంలో స్వామివారికి కైంకర్యాల పూజ చేసి మంగళ హారతి అనంతరం భక్తులకు ఆలయ అధికారులు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఇసుకేస్తే రాలని విధంగా భక్తజన సందోహం వేలాదిగా వాడపల్లి క్షేత్రానికి చేరుకుంటారు. ! స్వామిని మనలో న్యాయబద్ధమైన కోరిక కోరుకుని ఏడువారాలు దర్శించి ఏడు ప్రదక్షిణలు చేసినట్లయితే వారి కోరిక తప్పక సిద్ధిస్తుందని భక్తులే ఎంతో ప్రగాఢ విశ్వాసంగా పేర్కొంటున్నారు. ఇక 12వ బ్రహ్మోత్సవాలు సైతం సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవస్థాన డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి, చక్రధర్, ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాడపల్లి ప్రారంభం మొదలు ఎక్కడ చూసినా భక్త జన సందోహంగా ఉంటుందని,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల ప్రతి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రత్యేక బస్సు వాడి పెల్లి ఆలయానికి ఏర్పాటు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు.

## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

# పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం

**కర్నూలు అక్టోబర్ 19 సూర్య న్యూస్** ఈనెల 21 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దేవిచౌక్ కనకదుర్గమ్మ వారి ఆలయ అభివృద్ధికి

# 1.కోటి రూ విరాళం

**అయ్యప్ప స్వాములందరికీ 41 రోజులు పాటు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు: కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 19 సూర్య న్యూస్:** దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని,



ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవిచౌక్ ఆలయం వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి మహిమలు చాలా గొప్పవని, అమ్మవారి ప్రతి కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా తండోపతండాలుగా హాజరయ్యారని, ఇటీవలే భక్తులు ఇచ్చిన ఏడు లక్షల విరాళంతో పాటు తాను 14 లక్షలు విరాళం ఇచ్చి 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి 75 లక్షలు వ్యయంతో బంగారు చీర, అస్తముద్రిక చేయించడానికి సంకల్పించామని, భక్తుల నుంచి కూడా విరాళాలు వస్తున్నాయన్నారు. గత ఏడాది అమ్మవారి రథం తయారికి తాను ను15 లక్షల రూపాయలు కమిటీ వారికి అందజేశానని తెలిపారు. త్వరలోనే అత్యంత సుందరంగా రథం తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుకు కూడా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి ఉత్సవలకు, అన్నసంతర్పణ, ప్రోగ్రామ్స్ నిర్వహించిన కళాకారులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. కనకదుర్గమ్మ వారి ఆలయానికి దాదాపు కోటి రూపాయల వరకు విరాళం ఇచ్చానని తెలిపారు. అలాగే వీరభద్ర గద్దెలోని దుర్గమ్మ ఆలయ వద్ద అన్న సంతర్పణకు లక్ష 70 వేల రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించరన్నారు. అలాగే గణపతి నవరాత్రులకు వివిధ మండపాలకు ఆరు లక్షల రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. కుల మతాలకతీతంగా కష్టమని తన వద్దకు ఎవరు వచ్చిన వారికి సాయం చేసి తిరిగి పంపిస్తున్నానని అన్నారు. అలాగే గోకవరం మండలంలో అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములందరికీ 41 రోజులు పాటు స్థానిక సత్య కృష్ణ కళ్యాణ మండపం వద్ద ప్రతిరోజు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నానని, బుధవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అయ్యప్ప స్వాములు బీక్ష లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# శ్రీశైలంలో మరో 3 గేట్ల ఎత్తివేత

**శ్రీశైలం(దేవస్థానం), అక్టోబర్ 19సూర్య న్యూస్** శ్రీశైలం డ్యామ్ నుంచి నాగార్జునసాగర్కు నీటి విడుదల కొనసాగుతోంది. ఇటీవల వర్షాలకు శ్రీశైలానికి వరద ప్రవాహం పెరిగింది. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవటంతో నిన్న ఒక్క గేటు ద్వారా నీటి



విడుదల ప్రారంభించారు. తాజాగా శనివారం మరో 3 గేట్లను ఎత్తి మొత్తంగా 4 గేట్ల ద్వారా నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. వీకెండ్ సందర్భంగా శ్రీశైలం వచ్చే యాత్రికులకు అటు ఆధ్యాత్మికంతో పాటు ఇటు ఆహ్లాదం దక్కనుంది.

# ఇరు గ్రామాల మధ్య వాగు ప్రవాహం నిలిచిన రాకపోకలు

## వాగు ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**కలిగిరి అక్టోబర్ 19సూర్య న్యూస్** మండలంలో గంగిరెడ్డి పాలెం పంచాయతీ బట్టువారి పాలెం గ్రామానికి గంగిరెడ్డి పాలెం గ్రామానికి మధ్యలో ఉన్న వాగు శనివారం కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించడంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గతంలో ఎన్నోమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఫలితం శూన్యం అయింది. ఎన్నికల సమయంలో ఆర్భాటంగా ఆ హామీలు ఇచ్చి ఎన్నికలు కాగానే ఆ హామీని గాలికి వదిలేస్తున్నారు. కానీ ప్రజల సమస్య మాత్రం ఈ విధంగా ఇబ్బంది కరంగా మారుతుందని ఈ గ్రామ ప్రజలు వాపోతున్నారు. బట్టు వారి పాలెం గ్రామం నుండి విద్యార్థులు కానీ గ్రామస్తులు గాని గంగిరెడ్డిపాలెం రావడానికి ఎంతో వ్యయప్రయాసలకు లోను కావలసి వస్తుంది. ఆ వాగు సుమారు నడుము లోతు ప్రవహిస్తుండడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. కనీసం అత్యవసర పనులపై కూడా వెళ్లేందుకు వీలు లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఎన్నికలు వచ్చినా ఎందరు ప్రజాప్రతినిధులు మారిన ఎందరు అధికారులు పరిశీలన చేసిన ఫలితం మాత్రం శూన్యం ఏ ఒక్కరు కూడా ఈ



సమస్యపై దృష్టిసారించిన దాఖలాలు లేవు అనే ప్రజలు వాపోతున్నారు. ఇది కేవలం మినీ బ్రిడ్జి అయినా ఏర్పాటు చేసినట్లయితే పరిష్కారమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గ్రామానికి చేరుకుని వాగు ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తుల కోరిక మేరకు సంబంధింత ఉన్నతాధికారితో ఫోన్లో మాట్లాడుతూ గతంలో జరిగిన ఎస్టిమేషన్ కాకుండా ప్రస్తుతం తాజాగా బ్రిడ్జి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని సూచించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామస్తులకు భరోసానిచ్చారు. అధిక ప్రవాహం సమయంలో పిల్లలు గానీ వాహనదారులు గాని రాకుండా జాగ్రత్త పడాలని ఆయన తెలిపారు. మీ సమస్యను తప్పక తీరుస్తానని తెలిపారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సర్పంచ్ ఎస్ మాధవ, తహశీల్దార్ చొప్ప రవీంద్రబాబు, వింజమూరు ఆర్డబ్ల్యూఎస్, ఏఈ కే వరప్రసాద్, స్థానిక నాయకులు, కె శ్రీనివాసులు, బొమ్ము కొండారెడ్డి, పిచ్చిరెడ్డి, ఆర్ శ్రీనివాసులు, బొమ్ము మల్యాద్రి, లెక్కల మాల్యాద్రి, వేములపాటి మల్లెం కొండయ్య, లెక్కల మాల్యాద్రి, షేక్ రంతుల్లా, పోలు జయరాం రెడ్డి, ఎల్ కొండారెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.